# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 294 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ బుధవారం 12 జూన్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## మోడీకి ఆరెస్సెస్ భారీ షాక్ ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** బీజేపీకి పునాది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఆరెస్సెస్ నుంచి వచ్చిన ఆనేక అంగాలలలో రాజకీయ అంగమే బీజేపీ. దేశంలో తమదైన భావజాలంతో ఒక రాజకీయ పార్టీ ఉండాలని అధికారం అందుకోవాలని ఆరెస్సెస్ భావించింది. దాని ఫలితంగా 1925లో ఆరెస్సెస్ ఏర్పాటు అయితే ఆ తరువాత పాతికేళ్ల తరువాత బీజేపీ ఆవిర్భావం జరిగింది. నెహ్రూ మంత్రివర్గంలో బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జనసంఘ్ ని స్థాపించారు. వ్యవహారికంగా జనసంఘ్ అని పిలువబడే భారతీయ జనసంఘ్ పార్టీని 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో స్థాపించారు. జనసంఘ్ నుంచే అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ లాంటి నాయకులు ప్రముఖ పాత్ర వహించారు. అయితే 1977లో ఈ పార్టీని జనతా పార్టీలో విలీనం చేశారు. జనతా ప్రభుత్వం 1979లో కుప్ప కూలడంతో భారతీయ జనతా పార్టీని వాజ్ పేయి స్థాపించారు. ఇదంతా ఎందుకు అంటే నాటి జనసంఘ్ కానీ తరువాత వచ్చిన బీజేపీ కానీ ఆరెస్సెస్ మిగతా 2లో

## రూటు మార్చిన బీజేపీ !



**ముంబై :** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఉద్ధవ్ ఠాక్రే ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ, మిత్రపక్షాలైన కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలే ఎక్కువగా లాభపడ్డాయని, శివసేన అనుకున్న సీట్లను సాధించలేదు. ఠాక్రే ఆరోగ్యం బాగా లేకుండాన్న గట్టిగా ప్రచారం చేశారు' అని మహారాష్ట్ర బీజేపీ నాయకుడు చంద్రకాంత్ పాటిల్ శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే మీద ప్రశంసల వర్షం కురిపించడం చర్చానీయాంశమయింది. శివసేనను చీల్చి మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్ సభ న్నికల్లో బీజేపీ 240 స్థానాలకు పరిమితం అయింది. మహారాష్ట్రలో ఎన్నో ఆశలు పెట్టుకున్న అనుకున్న ఫలితాలను సాధించలేకపోయింది. మొత్తం 48 ఎంపీ స్థానాల్లో బీజేపీ కేవలం 09 స్థానాలు, దాని మిత్రపక్షాలైన శివసేన(షిండే) 07, ఎన్సీపీ(అజిత్ పవార్) 01 స్థానాలను మాత్రమే సాధించాయి. మరోవైపు ఇండియా కూటమి ఏకంగా ఏకంగా 30 సీట్లలో గెలిచింది. కాంగ్రెస్ 13 మిగతా 2లో

## బాబు నుంచి ఏపీ

# ఏమి ఆశిస్తోంది ?



***ఏపీ ప్రజలు ల్యాండ్ స్లైడ్ విక్టరీని టీడీపీ కూటమికి అందించారు. టీడీపీ ఆవిర్భవించాక ఇంతటి విజయాన్ని దక్కించుకోలేదు. దీని మీదనే ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా ఎన్నిక అయ్యాక చంద్రబాబు మాట్లాడుతూ అన్నారు. ఇది 93 శాతం స్ట్రైకింగ్ రేట్ అని ఆయన అభివర్ణించారు.***

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రజలు పవిత్రమైన బాధ్యతను కూటమి మీద ఉంచారు అని ఆయన అన్నారు. ఇదిలా ఉంటే అమరావతినే రాజధానిగా ఆయన ఎన్డీయే సమావేశంలో ప్రకటించారు. ఇది ఆయన కరెక్ట్ గానే ప్రజల నాడిని అంచనా వేసి చెప్పారనుకోవాలి. ఏపీలో అభివృద్ధి లేదు అన్నది జనంలో ఉన్న భావన. కనీసం చెప్పుకునేందుకు రాజధాని కూడా లేదు అని కూడా అయిదు కోట్ల జనం తీవ్ర ఆవేదన చెందారు. అలా వారి ఆవేదన అసంతృప్తి ఒక కచ్చితమైన తీర్పు రూపంలో బయటకు వచ్చింది. చాలా సేపు ఎన్డీయే సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు ఎక్కువగా అభివృద్ధి గురించే ప్రస్తావించడం గమనార్హం. ఆయన విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కర్నూల్ ని ఏ మాత్రం తక్కువ కాకుండా మిగతా 2లో

## బాబు ఇంటికి అమిత్ షా !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఓడలు బళ్ళు అవుతాయి.. బళ్ళు ఓడలు అవుతాయి.. అని ఒక ముతక సామెత ఉంది. టీడీపీ అధినేత చంద్రబాబు విషయంలో ఇది నూరు శాతం నిజం అవుతోంది. కొద్ది నెలల క్రితం వరకూ చంద్రబాబు ఢిల్లీ వెళ్తే బీజేపీ పెద్దల అపాయింట్మెంట్లు లభించేవి కావు. బాబు ఒక సందర్భంలో మూడు రోజుల పాటు ఢిల్లీలో మకాం వేసి ఢిల్లీ పెద్దల దర్శనం దొరకక వెనక్కి తిరిగి వచ్చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఇపుడు అంతా టోటల్ గా చేంజ్ అయింది. దీన్ని టైం అని కూడా అనుకోవచ్చు. ఏపీలో అత్యంత భారీ మెజారిటీతో చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అలాగే టీడీపీకి 16 మంది ఎంపీలు ఉన్నారు. అదే విధంగా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు టీడీపీ ఎంపీల మద్దతు చాలా అవసరం. దాంతో చంద్రబాబు ప్రాధాన్యాత అమాంతం పెరిగిపోయింది. నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరూ బాబుకు ఎనలేని గౌరవం ఇస్తున్నారు. చంద్రబాబు 2014లో మిగతా 2లో

## జగన్‌తో నేతల భేటీలు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఎందుకు ఓడాం ఎలా ఓడాం, ఇదే వైసీపీని వేధిస్తున్న ప్రశ్న. కారణాలు అంతు చిక్కడం లేదు. విజయానికి ఎంతో మంది తండ్రులు ఉంటారు. అపజయం అనాధ అని చెబుతారు. అలా చూస్తే వైసీపీ నేతలకే కాదు ఓడిన ఏ పార్టీకి కూడా కారణాలు అయితే సరిగ్గా దొరకవు. అంతే కాదు సరైన కారణాలు చెప్పి ఒప్పుకునేందుకు మనసుకు కూడా మనసు రాదు. అందుకే మధనం ఎంత చేసినా ఎంతగా పోస్ట్ మార్టం చేసినా చివరికి అవి ఓదార్పులకే పరిమితం అవుతాయి అని అంటారు. అయితే ఓటమి జరిగిన తరువాత సమీక్ష అవసరం. అలా చూస్తే కనుక తాడేపల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీసుని వైసీపీ ప్రధాన కార్యాలయంగా మర్చిన జగన్ వరసబెట్టి సమీక్షలు నిర్వహిస్తున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మిగతా 2లో

6వ పేజీలో అంతరిక్ష కేంద్రంలో సూపర్ బగ్.. బ్యాక్టీరియా.. డేంజర్‌లో సునీతా

## ముద్రగడా.. మా రెడ్ల పరువు తీయొద్దు!



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు మరో షాక్ ఎదురైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురంలో జనసేనాని పవన్ కళ్యాణ్ ను చిత్తుగా ఓడిస్తానని.. ఓడించకపోతే తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని ముద్రగడ సవాళ్లు విసిరిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ ను ఘోరంగా ఓడించి పిఠాపురం నుంచి తరిమికొడతామని ముద్రగడ భీకర హెచ్చరికలే జారీ చేశారు. అయితే పవన్ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీలు సాధించిన టాప్ టెన్ ఎమ్మెల్యేల్లో ఒకరిగా నిలిచి రికార్డు సృష్టించారు. అంతేకాకుండా పిఠాపురం నియోజకవర్గం చరిత్రలోనే అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా నిలిచారు. ఈ నేపథ్యంలో ముద్రగడ పద్మనాభం ఇచ్చిన మాట మేరకు ఆయన పేరు మార్చుకోవాలని జనసేన శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ మొదలుపెట్టాయి. దీంతో ముద్రగడ తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని.. ఇందుకు గెజిట్ పేపర్లు కూడా సిద్ధం చేసుకున్నానని మీడియాకు తెలిపారు. ఈ క్రమంలో ముద్రగడకు మరో షాక్ ఎదురైంది. ఆయన తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకోవడానికి తాను ఒప్పుకోనని.. తూర్పుగోదావరి మిగతా 2లో

## రేవంత్‌కి నో అన్న బాబు !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** పొరుగున ఉన్న తెలంగాణా ముఖ్యమంత్రి దాని కంటే ఎక్కువగా చంద్రబాబుకు ఒక నాటి శిష్యుడు రేవంత్ రెడ్డికి బాబు ప్రమాణ స్వీకార ఆహ్వానం అందలేదా అంటే ప్రచారంలో ఉన్న దాని ప్రకారం చూస్తే అవును అనే జవాబు వస్తోంది. నిజానికి బాబు ఈసారి ఎన్నికల్లో గెలిచాక ఫోన్ లో రేవంత్ రెడ్డి అభినందించారు. అంతే కాదు బాబు పిలిస్తే తప్పకుండా తాను ప్రమాణ స్వీకారానికి హాజరవుతాను అని కూడా చెప్పారు. ఇంతటి కీలక కార్యక్రమంలో రేవంత్ రెడ్డి తప్పకుండా ఉంటారు అని అంతా అనుకున్నారు. కానీ బిగ్ ట్విస్ట్ ఏంటి అంటే రేవంత్ రెడ్డికి బాబు ఆహ్వానించడం లేదు అని. దానికి కారణాలు ఆరా తీస్తే బాబుకు రేవంత్ మీద కోపం ఏమీ లేదు. రాజకీయ పరిణామాల నేపథ్యంలోనే అలా జరిగింది అని అంటున్నారు. బాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఒక వైపు ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారు. మరో మిగతా 2లో


### చంద్రబాబు ప్రమాణ స్వీకారంలో

## ఆహ్వానితులు చిరు-రజనీ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవంలో తారా తోరణం వేదికకు ప్రత్యేకించి గ్లామర్ అద్దనుంది. జూన్ 12న ఉదయం 11:27 గంటలకు గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్‌లో ఈ వేడుక జరగనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసం పలువురు స్టార్లు స్థానిక విమానాశ్రయంలో అడుగుపెడుతున్నారు. ఇప్పటికే పలువురు స్టార్లు గన్నవరం విమానాశ్రయంలో మిగతా 2లో

## తొలి అన్న క్యాంటీన్ అక్కడే!



**హిందూపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ పేరుతో అన్న క్యాంటీన్లను ప్రారంభించిన సంగతి తెలిసిందే. వీటిలో కేవలం రూ.5కే నాణ్యమైన ఆహారం అందేది. వీటికి పెద్ద ఎత్తున జనాలు క్యూ కట్టేవారు. ముఖ్యంగా నిరుపేదలు, కూలీలు, చిన్నాచితక పనులు చేసుకునేవారు, నిర్మాణ కార్మికుల నుంచి అన్న క్యాంటీన్లకు మంచి ఆదరణ లభించింది. అయితే.. 2019లో వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లకు మంగళం పాడేశారు. అంతేకాకుండా వాటిలో చాలావరకు కూల్చేశారు. కొన్నిటిని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, తదితరాలకు కేటాయించారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా జగన్ ప్రభుత్వం లక్ష్యపెట్టలేదు. అయినప్పటికీ టీడీపీ నేతలు తమ సొంత ఖర్చులతో కొన్ని నియోజకవర్గాల్లో మొబైల్ వ్యాన్లలో అన్న క్యాంటీన్లను మిగతా 2లో

## ఏపీకి మోడీ వరాలు ఇస్తారా ?

6లో


## లోక్‌సభలో కూర్చోనున్న భార్య భర్తల జోడీ..



6వ పేజీలో

## జైల్లో చంద్రబాబు నలిగిపోయారు

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ ఏ కన్వెన్షన్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి శాసన సభా పక్ష సమావేశం జరిగింది. కూటమి తరఫున గెలుపొందిన ఎమ్మెల్యేలంతా ఈ సమావేశానికి హాజరై చంద్ర బాబును ఎన్డీఏ కూటమి శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ ప్రతిపాదించగా... ఆ తీర్మానాన్ని కూటమి నేతలు ఏకగ్రీవంగా అంగీకరించి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పంపనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కూటమికి గవర్నర్ ఆహ్వానం పలకనున్నారు. తనను ఎన్డీఏ మిగతా 2లో




# ఎడిటర్ వాయిస్

## సమగ్ర దర్యాప్తు అవసరం

మునుపు ఉమ్మడి రాష్ట్రంలోకానీ నేటి విభజిత ఆంధ్రప్రదేశ్‌లోకానీ గడచిన దశాబ్దన్నర కాలంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వ, పేదల, అసైన్డ్ భూములపై కన్నేసి కాజేయడం ప్రజలకు బాగా అనుభవపూర్వకం. అందుకు విశాఖపట్నం కీలకం కావడం ఆలోచించాల్సిన సందర్భం. వైజాగ్, భోగాపురం చుట్టుపక్కల 800 ఎకరాల అసైన్డ్ భూములను, గతేడాది ప్రభుత్వం తెచ్చిన అసైన్‌మెంట్ భూముల బదిలీల నిషేధం (1977) సవరణ చట్టాన్ని అడ్డం పెట్టుకొని, అసైనీలను బలవంతపెట్టి, బెదిరింపులకు పాల్పడి హడావిడిగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని పత్రికల్లో వార్తలొచ్చాయి. సిఎస్ అంటే యావత్ ప్రభుత్వ పాలనకు బాస్ అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్)పైనే ఆరోపణలొచ్చాయి. ఎన్నికల సమయంలో సర్వపాలనాధిపతి. ప్రభుత్వ, పేదల భూములను కాపాడాల్సిన బాధ్యత సిఎస్ సారధ్యంలోని యంత్రాంగానిది. కాగా తనపైనే ఆరోపణలొచ్చాయి కాబట్టి వెంటనే సమగ్ర విచారణకు ఆదేశించాల్సి ఉండింది. సిఎస్ ఆ పని చేయకుండా ఖండనలతో సరిపెట్టడం సరి కాదు. ఒక వేళ తనతో ప్రభుత్వంలోని పెద్దలు ఆ పని చేయించారనుకున్నా, బినామీ వ్యవహారాలైనా, సమగ్ర దర్యాప్తులోనే తేలుతాయి. ప్రభుత్వం తెచ్చిన 35/2023 అసైన్‌మెంట్ చట్టాన్ని, దాని అమలుకు రూల్స్ నిర్ణయిస్తూ జారీ చేసిన జి.ఒ. 596ను అసాంతం పరిశీలిస్తే, పేదలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను పెద్దలు, కార్పొరేట్లు అప్పనంగా కొట్టేసే పథకం కనిపిస్తుంది. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో సాగుతున్న భూబాగోతం అందులో భాగమే. ఎస్‌సి, ఎస్‌టి, ఇతర పేదలకు సర్కారు కేటాయించిన వ్యవసాయ భూములపై సర్వహక్కులూ కల్పించేందుకు ఉద్దేశించింది సవరణ చట్టం. భూమిని అసైన్ చేసి 20 సంవత్సరాలైతే అమ్ముకోవచ్చు. వాస్తవానికి ఈ నిబంధన వాస్తవ అసైనీలకు కొంత వరకే మేలు చేస్తుంది. అసైనీల నుంచి ఇప్పటికే భూములను వశ పరుచుకున్న వారికి కూడా సర్వ హక్కులూ కల్పించడంలోనే అసలు కుట్ర దాగుంది. ఎవరు పొసెషన్‌లో ఉంటే వారిదే భూమి. ఈ లొసుగుతోనే పెద్దలు, బలవంతులు అసైన్డ్ భూముల కబ్జాలకు పాల్పడున్నారు. 1977 అసైన్డ్ చట్టానికి ఇటువంటి సవరణ చేయాలన్న ఆలోచన టిడిపి హయాంలోనే పురుడు పోసుకుంది. అయితే ఇళ్ల స్థలాల వరకే పరిమితమై, 2019లో ప్రభుత్వం దిగిపోయే చివరన చట్టం చేసింది. వైసిపి వచ్చాక రూల్స్ చేసింది. ఇళ్ల స్థలాల మట్టుకు 20 ఏళ్ల కాలపరిమితిని కాస్తా పదేళ్లకు కుదించింది. అసైన్డ్ భూములను కొట్టేసే విషయంలో వైసిపి, టిడిపి ఒకతానులో ముక్కలేనని అర్థమవుతుంది. విశాఖ భూముల కుంభకోణం ఇప్పటిది కాదు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యారాడ కొండలను మింగేశారని ధర్మాన ప్రసాదరావు పైనా, అప్పట్లోనే బొత్స సత్యనారాయణ పైనా ఆరోపణలొచ్చాయి. నవ్యాంధ్ర ఉనికిలోచ్చాక విశాఖలో భూదందాలపై దర్యాప్తునకు 2017-18 ప్రాంతంలో అప్పటి టిడిపి ప్రభుత్వం సిట్ వేసింది. భూకబ్జాలపై ఆ సమయంలో మంత్రులుగా ఉన్న టిడిపి నేతలు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు తదితరులపై విమర్శలొచ్చాయి. వైసిపి ప్రభుత్వం వచ్చాక మరొక సిట్ వేశారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## మోడీకి ఆరెస్సెస్ భారీ షాక్ ?

డైరెక్షన్‌లోనే పనిచేస్తూ వచ్చాయి. ప్రధాని వంటి ఎంతటి ఉన్నత హోదాలో ఉన్నా ఆరెస్సెస్ సూచనలు సలహాలూ తీసుకునే పనిచేసేవారు. అలాంటి అరెస్సెస్ నుంచే నరేంద్ర మోడీ కూడా వచ్చారు. అయితే మోడీ 2014లో ప్రధాని అయ్యాక బీజేపీలో వ్యక్తి పూజ అధికం అయింది అన్న భావన ఏర్పడింది. బీజేపీ వంటి సంస్థాగతంగా బలమైన పార్టీలో వ్యక్తులకు ప్రాధాన్యత చాలా తక్కువ. పార్టీదే అగ్ర స్థానం. కానీ గడచిన ఎన్నికలు అన్నీ మోడీ ఇమేజ్ తోనే సాగాయి. రెండు సార్లు బీజేపీకి పూర్తి మెజారిటీ దక్కడంతో ఆరెస్సెస్ కూడా ఏమీ అనలేకపోయింది. కానీ ఈసారి చూస్తే బీజేపీ 240 సీట్ల వద్ద పడిపోయింది. కీలక రాష్ట్రాల్లో పార్టీ దెబ్బ తింది. యూపీలో 80 ఎంపీ సీట్లు ఉంటే బీజేపీకి దక్కినవి అక్షరాలా 32 మాత్రమే.

దాంతో బీజేపీలో ఏమి జరుగుతోంది అన్న చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో మాతృ సంస్థ అయిన ఆరెస్సెస్ మోడీ మీద ఇండైరెక్ట్ గానే కామెంట్స్ చేసింది. ఆరెస్సెస్ తన సొంత పత్రిక ఆర్గనైజర్ లో బీజేపీ నడక మీద పార్టీ పెద్దల పనితీరు మీద నిశితంగా విమర్శించింది. మితిమీరిన విశ్వాసంతో ఉన్న బీజేపీ నేతలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టిగానే బుద్ధి చెప్పాయని ఆరెస్సెస్ పేర్కొనడం అంటే అది మోడీకి షాక్ లాంటి స్టేట్మెంట్ అనే అంటున్నారు. బీజేపీ కార్యకర్తలు చాలా మంది మోడీ ఇమేజ్ ని ఆయన క్రేజ్ ని చూసి సంతోషించారు తప్ప దేశంలోని ప్రజల గొంతుకను ఏ మాత్రం వినిపించుకోలేదని ఆరెస్సెస్ తీవ్రంగానే విమర్శించింది. ఆరెస్సెస్ వాలంటీర్ల సాయం కూడా బీజేపీ తీసుకోలేదు అని ఆక్షేపించింది. మొత్తానికి బీజేపీ రాజకీయ పోకడలు ఒంటెద్దు విధానాల పట్ల సరైన సమయంలోనే ఆరెస్సెస్ పెదవి విప్పి గట్టిగానే రియాక్ట్ అయింది. 400 పార్ అని ప్రధాని మోడీ ఇచ్చిన నినాదాన్ని పార్టీ కార్యకర్తలు నేతలే సీరియస్ గా తీసుకోలేదు అని అరెస్సెస్ హాట్ కామెంట్స్ చేసింది.

మొత్తానికి చూస్తే ఆరెస్సెస్ తీవ్ర అసంతృప్తితో ఉందని అర్థం అవుతోంది. బీజేపీ సాధించిన ఈ ఫలితాలు గుణపాఠం అని కూడా చెప్పడం చూస్తే బీజేపీ ప్రక్షాళనకు ఆరెస్సెస్ సిద్ధపడుతుంది అని అంటున్నారు. తొందరలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కూడా ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వారికే ఎంపిక చేస్తారని అంటున్నారు. అలాగే ఇక మీదట బీజేపీ ప్రభుత్వ పనితీరుని కూడా క్లోజ్ గా మోనిటరింగ్ చేస్తారు అని అంటున్నారు. గత రెండు సార్లూ పూర్తి మెజారిటీ వచ్చిన నేపథ్యంలో ఆరెస్సెస్ ని పెద్దగా పట్టించుకోకపోయినా ఈసారి మాత్రం ఆరెస్సెస్ చెప్పినట్లుగా వినాల్సిన అవసరం అయితే బీజేపీ పెద్దలకు ఉందని అంటున్నారు. మొత్తానికి ఆరెస్సెస్ చేసిన ఈ హాట్ కామెంట్స్ ని బీజేపీ పెద్దలు ఎలా తీసుకుంటారో చూడాల్సి ఉంది. అదే విధంగా రానున్న రోజులలో ఆరెస్సెస్ తన పట్టుని బిగించే అవకాశాలు సుస్పష్టంగా ఉన్నాయని అంటున్నారు.

## రూటు మార్చిన బీజేపీ !

ఎన్సీపీ(శరద్ పవార్) 08, శివసేన(ఉద్ధవ్ ఠాక్రే) 09 స్థానాల్లో గెలిచారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై ఇండియా కూటమి పైచేయి సాధించింది. ఈ ఎన్నికల్లో ఠాక్రే పార్టీ 21 సీట్లలో పోటీ చేస్తే 09 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేసి 13 చోట్ల, శరద్ పవార్ ఎన్సీపీ 10 స్థానాల్లో పోటీ చేసి 08 స్థానాల్లో గెలిచింది. బీజేపీతో శివసేన కలిసిపోతుంది అన్న వార్తల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 2019 ఎన్నికల్లో శివసేనతో విడిపోకముందు బీజేపీ కలిసి పోటీ చేసి దాదాపుగా మహారాష్ట్రలోని సీట్లను క్లీన్‌స్వీప్ చేశాయి.

## ఏమి ఆశిస్తోంది ?

అభివృద్ధి చేస్తామని కూడా పేర్కొన్నారు. ఈ విధంగా మూడు ప్రాంతాలలో సమగ్రాభివృద్ధి టీడీపీ కూటమి లక్ష్యమని కూడా ఆయన స్పష్టంగానే చెప్పారు. అదే సమయంలో సంక్షేమం గురించి బాబు పెద్దగా మాట్లాడలేదని చర్చ సాగుతోంది. కూటమి సూపర్ సిక్స్ పేరుతో అనేక హామీలను ఇచ్చింది. వైసీపీ కంటే రెట్టింపు పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి ప్రచారం చేశారు. అయితే దాని మీద మాత్రం ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా బాబు ఎక్కువగా మాట్లాడలేదు అని అంటున్నారు. పైగా బాబు చాలా ఆసక్తికరమైన అంశాలనే చెప్పారు. ఏపీలో ఎంత అప్పు ఉంది అన్నది తెలియదు అన్నారు. దిగేదాకా లోతు తెలియదని అందువల్ల మొత్తం స్టడీ చేయాలన్నది బాబు మాటల వెనక ఉన్న అర్థంగా భావించాలి. ఏపీలో అప్పుల కుప్పగా అంతా ఉందని బాబు చెప్పుకొచ్చారు. ఏపీలో అన్ని వ్యవస్థలు శిథిలం అయ్యాయని మొత్తం మీద చూస్తే మొదటి నుంచి పని ప్రారంభించుకోవాలని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఈ భారీ కృషిలో తనకు అంతా సహకరించాలని ఆయన కోరారు. ఒక విధంగా చెప్పలంటే బాబు ముందు అభివృద్ధి సంక్షేమం రెండూ ఉన్నాయి. మరీ ముఖ్యంగా బాబుని ప్రజలు ఎన్నుకుంది అభివృద్ధి కోసం అని కూడా అంటున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడం, అమరావతి రాజధాని పరిపూర్తి చేయడం వంటివి రానున్న అయిదేళ్లలో బాబు చేస్తే ఆయనకు తిరుగు ఉండదని కూడా అంటున్నారు. ఇక సంక్షేమ పథకాల విషయంలో చూస్తే ఎన్నో అమలు చేసిన జగన్ ని అయిదేళ్ళ తరువాత జనాలు ఓడగొట్టారు అంటే వాటి గురించి కూడా నిశిత పరిశీలన చేయాల్సి ఉంది అని అంటున్నారు. ఆపన్నులకు అణగారిన వర్గాలకు సంక్షేమం తప్పనిసరి అదే టైం లో దూబారా చేసి పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేయాలనుకోవడం మంచింది కాదు అన్న సూచనలు వస్తున్నాయి. జగన్ సంక్షేమ పథకాలు చాలా వరకూ అనర్హులకు కూడా వెళ్లాయని చెబుతున్నారు. ఎవరినీ కాదనకుండా అందరికీ పథకాలు ఇవ్వడం వల్ల రాష్ట్రం అప్పుల కుప్ప అయింది అని అంటున్నారు. చంద్రబాబు అలా కాకుండా అర్హులను కచ్చితంగా ఎంపిక చేసి అవసరం ఉన్న వారికే పథకాలు ఇవ్వడం మంచిది అని అంటున్నారు. అంతే తప్ప అప్పులు తెచ్చి పథకాలు ఇవ్వాల్సింది లేదు అన్న వాదన కూడా ఉంది. మొత్తం మీద చూస్తే అటు అభివృద్ధి ఇటు సంక్షేమం విషయంలో కొత్త ప్రభుత్వం బ్యాలెన్స్ తో వెళ్తేనే ఏపీ ప్రగతి బాటన సాగుతుంది అని అంటున్నారు.

**చంద్రబాబులో మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందా?**

తాను మారానని.. తనలో కొత్త చంద్రబాబును చూస్తారని ఆయన పదే పదే చెప్పటం కనిపిస్తోంది. చంద్రబాబు రాజకీయ జీవితం మొత్తం ఒక ఎత్తు. గడిచిన ఐదేళ్లు మరో ఎత్తు. ఏళ్లకు ఏళ్లుగా ఉన్న అలవాట్లు మొత్తాన్ని సమూలంగా మార్చేసేలా చేసింది గడిచిన ఐదేళ్లు. ఈ కాలంలో తనకు ఎదురైన అనుభవాలతో ఆయన రాటు దేలటంతో పాటు.. దశాబ్దాలుగా తనకున్న చాలా అలవాట్లను మార్చేసుకున్నారు. పార్టీ నేతలతో తాను అనుసరించే విధానాల్లోనూ మార్పులు వచ్చేశాయి. ఈ విషయం పార్టీ నేతల్లోనూ చర్చ మొదలైంది.సాధారణంగా చంద్రబాబుకున్న అలవాటు ప్రకారం.. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పార్టీ నేతలతో విడివిడిగా సమావేశం అవుతారు. వన్ టు వన్ భేటీల్లో తమ ఇష్టాల్ని.. తమ ఆకాంక్షల్ని తనకు చెప్పేందుకు వీలుగా చంద్రబాబు పార్టీ నేతలకు అవకాశం ఇచ్చేవారు. కానీ.. ఈసారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించటం గమనార్హం. ఎన్నికల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న అనంతరం.. చంద్రబాబును కలిసేందుకు ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులంతా క్యూ కట్టారు. అందరిని గ్రూపుగానే కలిశారే తప్పించి.. విడిగా కలిసేందుకు ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వలేదు. గతానికి భిన్నంగా ఈసారి ఈ విషయంలో చాలానే జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో.. మంత్రివర్గంలో తమ చోటు కోసం విన్నవించుకునే అవకాశాన్ని ఏ ఒక్కరికి చంద్రబాబు ఇవ్వలేదు. ప్రతి సందర్భంలోనూ కనీసం 20-30 మంది సమక్షంలోనే మాట్లాడారే తప్పించి.. విడిగా కలుసుకునే అవకాశాన్ని ఏ ఒక్కరికి ఇవ్వలేదు. అయినప్పటికీ కొందరు నేతలు రెండు.. మూడుసార్లు బాబును కలిసేందుకు వచ్చినా.. అన్ని సందర్భాల్లోనూ వారికి అలాంటి అనుభవమే ఎదురైంది. దీంతో.. గెలిచిన అభ్యర్థులు ఎవరిని కూడా వ్యక్తిగతంగా కలవటానికి చంద్రబాబు ఆసక్తి చూపటం లేదన్న విషయం వారికి అర్థమైంది. ఇది చంద్రబాబులో వచ్చిన స్పష్టమైన మార్పుగా చెబుతున్నారు.

**అమరావతి, విశాఖలపై చంద్రబాబు కీలక ప్రకటన!**

రాష్ట్ర రాజధానిపై టీడీపీ అధినేత చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీతో కూడిన ఎన్డీయే ఎమ్మెల్యేలు తమ నాయకుడిగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు రాష్ట్ర రాజధానిపై కీలక ప్రకటన చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఇక అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందన్నారు. విశాఖపట్నాన్ని రాష్ట్ర ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే కర్నూలు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఇకపై ఉండబోదన్నారు. అమరావతి రాజధానిగా ఉంటుందని తేల్చిచెప్పారు. విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. విశాఖపట్నాన్ని మరిచిపోబోమని చంద్రబాబు చెప్పారు. విశాఖ సిటీలో నాలుగుకు నాలుగు సీట్లను, ఎంపీ సీటును, జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలను ప్రజలు కూటమికి కట్టబెట్టారన్నారు. 2019లో కూడా విశాఖ సిటీలో నాలుగుకు నాలుగు సీట్లలో టీడీపీని గెలిపించారని చెప్పారు. అలాంటి నగరాన్ని తాము మరిచిపోబోమని వెల్లడించారు.

పోలవరం పనులు 72 శాతం పూర్తి చేశామని చంద్రబాబు తెలిపారు. దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందన్నారు. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. నదులను అనుసంధానించి ప్రతి ఎకరానికి నీళ్లందిస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యతను ప్రజలు తమకు ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. 1994లో టీడీపీ ఘనవిజయం సాధించినా ఇలా వన్ సైడెడ్ గా సీట్లు రాలేదన్నారు. ఇప్పుడు 175కి 164 సీట్లు గెలిచామని, 11 సీట్లే ఓడిపోయామన్నారు. 93 శాతం స్ట్రైక్ రేటు ఉందన్నారు. ఎంపీ సీట్లలో 25కి 21 గెలిచామని తెలిపారు. ఎప్పుడూ లేనివిధంగా కడపలో 7 సీట్లకు 5 గెలిచామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. ఎన్నికల్లో 57 శాతం ఓట్లతో ప్రజలు ఆశీర్వదించారన్నారు. ప్రజల తీర్పుతో మనందరిలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరమని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు హెచ్చరించారు. తప్పు చేసినవారిని క్షమిస్తే వారికి అలవాటుగా మారుతుందన్నారు. తప్పు చేసిన వారికి చట్టపరంగా శిక్ష పడాల్సిన అవసరం ఉందని చెప్పారు. విధ్వంస, కక్షా రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సి ఉందన్నారు. పదవి వస్తే విర్రవీగ కూడదని.. వినయంగా ఉండాలన్నారు. శాసనసభలో తన కుటుంబానికి అవమానం జరిగిందని గుర్తు చేశారు.. గౌరవ సభ కాదు.. కౌరవ సభ అని చెప్పి బయటకు వచ్చానన్నారు. ప్రజాక్షేత్రంలో గెలిచి గౌరవ సభగా చేసి అడుగుపెడతానని చెప్పానని గుర్తు చేశారు. తన శపథాన్ని ప్రజలు నెరవేర్చారన్నారు.

## బాబు ఇంటికి అమిత్ షా !

ఏపీ సీఎం గా ప్రమాణం చేస్తే నాడు ఎల్ కే అద్వానీ వంటి వారు వచ్చారు కానీ మోడీ రాలేదు. ఈసారి అలా కాదు ఏకంగా మోడీ ముఖ్య అతిథిగా ఏపీకి వచ్చి మరీ బాబు సీఎం గా ప్రమాణం చేసే కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఆయన ఈ నెల 12న ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వస్తూంటే ఒక రోజు ముందే కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బాబు ప్రమాణ కార్యక్రమంలో పాల్గొనడానికి రావడం చూస్తే బాబుకు బీజేపీ బిగ్ షాట్స్ ఇస్తున్న ప్రయారిటీ చర్చకు వస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం సాయంత్రం ఏపీకి వస్తున్నారు. ఆయన ఒక రోజు ముందుగా రావడమే కాదు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనతో భేటీ కానున్నారు అని తెలుస్తోంది. దేశంలో ప్రస్తుతం సాగుతున్న రాజకీయాలు పరిస్థితుల మీద ఇద్దరు నేతలూ చర్చిస్తారు అని అంటున్నారు. దీనిని బట్టి చూస్తే బీజేపీ బిగ్ షాట్స్ బాబుకు ఎంతలా ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవాలని అంటున్నారు. ఒక దేశ హోం మంత్రి బాబు ఇంటికి రావడం ఆయనతో గడపడం దేశ రాజకీయాల మీద చర్చించడం వంటివి చూస్తూంటే బాబు చక్రం మరో మారు గిర్రున జాతీయ స్థాయిలో తిరుగుతోంది అని అంతా అంటున్నారు. కేంద్రంలో అటు జేడీయూ, ఇటు టీడీపీ ఈ రెండు పార్టీల ఊత కర్రల మీదనే ఎన్డీయే సర్కార్ నిలబడింది. విశ్వసనీయతలో బాబు జేడీయే నేతల కంటే ఎక్కువ అని బీజేపీ పెద్దలు గట్టిగా నమ్ముతున్నారు. బాబు ఏమి ఆలోచించినా ఏపీ స్టేట్ గురించే తప్ప మరోటి ఉండదని అందువల్ల ఆయన తమకు కచ్చితంగా అయిదేళ్ళూ నమ్మకమైన మిత్రుడుగా ఉంటారని కూడా వారు భావిస్తున్నారు. మొత్తానికి బాబు చుట్టూ జాతీయ రాజకీయాలు తిరుగుతున్నాయనడానికి ఇది ఒక ఉదాహరణ అంటున్నారు.

## జగన్‌తో నేతల భేటీలు !

నేతలతో అన్నీ పంచుకుంటున్నారు. వారు చెప్పినది వింటున్నారు ఎందుకు ఓడామన్నది వారిని అడిగి తెలుసుకుంటున్నారు. తన మనసులో ఏముందో చెబుతున్నారు. అంతా మంచి జరుగుతుందని కూడా ధైర్యం చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఒక వైపు టీడీపీ నేతలు జనసేన బీజేపీ నాయకులు అంతా కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకార కార్యక్రమలో ఫుల్ బిజీగా ఉంటే తాడేపల్లిలోని జగన్ వైసీపీ ఆఫీసులో కీలక నేతలతో తనదైన పోస్ట్ మార్టం ని కొనసాగిస్తున్నారు. తాజాగా జగన్ తో భేటీ అయిన వారిలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేతలు ధర్మాన ప్రసాదరావు, క్రిష్ణదాస్, అలాగే గోదావరి జిల్లాకు చెందిన నేతలు కొట్టు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, అన్నా రాంబాబు, తెల్లం బాలరాజు రెడ్డి శాంతి, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ వంటి వారు ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ పరిస్థితి పైనా వైసీపీ నేతలు కార్యకర్తల మీద జరుగుతున్న దాడుల మీద సమావేశంలో చరించారు. రానున్న రోజులలో ఎలా వైసీపీని పటిష్టం చేయాలి దాడులను ఎదుర్కొని క్యాడర్ కి ఎలా రక్షణ కల్పించాలి అన్న దాని మీద కూడా చర్చించారు. మొత్తం మీద చూస్తే ప్రతీ రోజూ సమీక్షలతో జగన్ ఫుల్ బిజీగా ఉన్నారు. మరి ఈ సమీక్షల ఫలితం ఏమిటి ఫ్యూచర్ కోర్స్ ఆఫ్ యాక్షన్ ఎలా ఉంటుంది జగన్ ఏమి డిసైడ్ చేస్తారు అన్నది చూడాల్సి ఉంది అంటున్నారు.

## రేవంత్‌కి నో అన్న బాబు !

వైపు చూస్తే అమిత్ షా వస్తున్నారు. ఇలా బీజేపీ దిగ్గజ నేతలు ఇద్దరూ వస్తున్న ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావించే ఇలా చేశారు అని అంటున్నారు. ఒక వైపు బీజేపీకి సొంతంగా మెజారిటీ రాక బాబు మీద ఆధారపడింది. ఇంకో వైపు ఇండియా కూటమి కూడా అధికారం కోసం కాచుకుని కూర్చుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సీఎం ని పిలిస్తే బాబు మీద కూడా మోడీ షాలకు అనుమానాలు వస్తాయి. ఏపీకి కేంద్రంలో బీజేపీ సాయం చాలా అవసరం. ఇపుడు రేవంత్ రెడ్డి రూపంలో వీటికి ఇబ్బందులు తెచ్చుకోవడం అవసరమా అన్న చర్చ సాగిన మీదటనే ఆయనకు నో చెప్పేశారు అని అంటున్నారు. మోడీ తెలంగాణాలో అధికారంలోకి ఎలాగైనా రావాలని చూస్తున్నారు. అదే విధంగా చూస్తే ఇండియా కూటమి పైనా కాంగ్రెస్ పైనా బీజేపీ ఎప్పటికపుడు నిప్పులు చెరుగుతూ ఉంటుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులను ఎన్డీయే ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి పిలవడం భావ్యం కాదనే బాబు ఇలా చేశారు అని అంటున్నారు. మరో వైపు బాబు నాయకత్వంలో రెండు రాష్ట్రాల మధ్య మంచి సంబంధాలు ఉండాలని విభజన చట్టంలోని అంశాలను అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. అయితే ప్రమాణ స్వీకారానికి కాకపోయినా ఆ తరువాత అయినా ఇద్దరు ముఖ్యమంత్రులు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించుకోవడానికి సమావేశం అయ్యే వీలు ఉందని అంటున్నారు.

## ఆహ్వానితులు చిరు-రజనీ

కెమెరాలకు పట్టుబడ్డారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర ప్రత్యేక అతిథిగా మెగాస్టార్ చిరంజీవికి ఆహ్వానం అందడంతో ఆయన తన సతీమని సురేఖతో కలిసి ఇప్పటికే విజయవాడకు విచ్చేశారు. ఈరోజు సాయంత్రం గన్నవరం విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుండి మెగాస్టార్ ఫోటోలు వీడియోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. అలాగే ఈ ఈవెంట్ కి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా హాజరు కానున్నట్టు తెలుస్తోంది. ఇతర అతిథుల్లో సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా ఉన్నారు. తలైవా నేరుగా ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి విచ్చేశారని తెలుస్తోంది. ఇక ప్రమాణ స్వీకారంలో తారా తోరణం నిండుగా కొలువు దీరనుంది. వీళ్లలో నటసింహా నందమూరి బాలకృష్ణ, మురళీమోహన్ సహా పలువురు సినీప్రముఖులు కనిపించనున్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ప్రముఖ సినీతారలెవరూ అటెండ్ కాని సంగతి తెలిసిందే. చంద్రబాబు రాకతో సినీపరిశ్రమలో ఉత్సవ వాతావరణం కనిపిస్తోంది. ఆయన అమరావతి రాజధానితో పాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో టాలీవుడ్ అభివృద్ధికి కృషి చేస్తారని కూడా ఆశిస్తున్నారు.

## మా రెడ్ల పరువు తీయొద్దు!

జిల్లా అనపర్తి మండలం కొప్పవరం మాజీ సర్పంచ్ కర్రి వెంకట రామారెడ్డి బాంబుపేల్చారు. ఈ మేరకు ఆయన ఒక లేఖను విడుదల చేశారు. అంతేకాకుండా ఒక వీడియోను కూడా సోషల్ మీడియాలో వదిలారు. ముద్రగడ పద్మనాభం తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకుని రెడ్ల పరువు తీయొద్దని కర్రి వెంకట రామారెడ్డి హితవు పలికారు. తాజా శాసనసభ ఎన్నికల్లో ముద్రగడ మద్దతు పలికిన పార్టీ ఘోర పరాజయం పాలయిందని కర్రి వెంకట రామారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో రెడ్డిగా తన పేరును మార్చుకోవడానికి ముద్రగడ గెజిట్ పబ్లికేషన్ కోసం అన్నీ సిద్ధం చేసుకున్నట్టు తనకు తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ముద్రగడను తాను కొన్ని వివరాలు కోరుతున్నానన్నారు. ముద్రగడ పద్మనాభంకు రెడ్డి కులంలో చేరటానికి రెడ్లు ఎవరైనా అనుమతి ఇచ్చారా? అని నిలదీశారు. మా రెడ్డి కులంలోనే ఎందుకు చేరాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. మా రెడ్ల పరువు తీయడానికి మా కులంలో చేరాలనుకుంటున్నారా? అని ముద్రగడపై కర్రి వెంకట రామారెడ్డి నిప్పులు చెరిగారు. ఈ క్రమంలో ఆంధ్రా రెడ్డి సంఘానికి కూడా వెంకట రామారెడ్డి ప్రశ్నలు సంధించారు. ముద్రగడ ప్రకటనపై రెడ్డి సంఘం ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. నైతిక విలువలు లేని వ్యక్తులు రెడ్లలో చేరాలనుకుంటే గౌరవంగా బతికే రెడ్లు ఎందుకు ఊరుకోవాలని ప్రశ్నించారు. రెడ్డిగా పేరు మార్చుకుంటానని ముద్రగడ ప్రకటించి నాలుగు రోజులవుతున్నా రెడ్డి సంఘం ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలు లేకుండా మాట్లాడేవారిని మన కులంలో ఎందుకు చేర్చుకోవాలని కర్రి వెంకట రామారెడ్డి నిలదీశారు. ముద్రగడలాంటి వ్యక్తులను మన కులానికి దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా రెడ్డి సంఘం.. ముద్రగడను తమ కులంలో చేర్చుకోవడం లేదని ప్రకటన జారీ చేయాలని కర్రి వెంకట రామారెడ్డి కోరారు. ఏదేమైనా ముద్రగడ.. తమ కులంలో చేరడానికి తాను వ్యతిరేకమని కుండబద్దలు కొట్టారు. ఈ నేపథ్యంలో ముద్రగడ పద్మనాభం ఏం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## జైల్లో చంద్రబాబు నలిగిపోయారు

శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నందుకు టీడీపీ అధినేత ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితోపాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు గురించి పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును పక్కనపెట్టుకొని తాను ఒక మాట చెప్పాలని, జైల్లో ఉన్నపుడు ఆయన చాలా నలిగిపోయారని, తాను చూశానని ఎమోషనల్ అయ్యారు. భువనేశ్వరిగారి బాధను చూశాను, అమ్మా మీరు కన్నీళు పెట్టకండి, మంచి రోజులు వస్తాయని ఆ రోజు జైల్లో చెప్పానని, తాను అన్నట్లే మంచి రోజులు వచ్చాయని పవన్ చెప్పారు. మనస్ఫూర్తిగా చంద్రబాబు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి సుపరిపాలన కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని, ఆ సుపరిపాలనను చంద్రబాబు అందజేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అభివృద్ధిని సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పవన్ అన్నారు. కూటమి విజయం యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. కూటమి అంటే ఎలా ఉండాలి, కలసికట్టుగా ఎలా ఉండాలి అని చేసి చూపించామని చెప్పారు. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలు కూటమి మంచి పాలన అందిస్తుందని నమ్మకం పెట్టుకున్నారని, కాబట్టి కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదని సూచించారు.

## తొలి అన్న క్యాంటీన్ అక్కడే!

నడిపించారు. వాస్తవానికి తమిళనాడులో ఉన్న అమ్మ క్యాంటీన్లను స్ఫూర్తిగా తీసుకుని.. వీటిని ఆంధ్రప్రదేశ్ లో కూడా పెట్టారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను మూసేసింది. ఇప్పుడు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. జనసేన పార్టీ సైతం టీడీపీతో పొత్తు పెట్టుకోకముందు డొక్కా సీతమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. కాగా ఇంకా ప్రభుత్వం ఏర్పడకముందే తొలి అన్న క్యాంటీన్ ప్రారంభమైపోయింది. జూన్ 10న ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా హిందూపురంలో అన్న క్యాంటీన్ ప్రారంభమైంది. కేవలం రూ.5 స్వల్ప ధరకే నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వచ్చింది. దీంతో నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతోపాటు మరికొంతమంది మంత్రులుగా బాధ్యతలు చేపడతారు. దీంతో మరికొద్ది నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వస్తే నిరుపేదలు, యాచకులు, వలస కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు, చిరుద్యోగులు, తదితరులకు మేలు కలుగుతుందని భావిస్తున్నారు. కేవలం రూ.5కే నాణ్యమైన ఆహారం వీటిలో అందించనున్నారు.

## జూలై 7 న వరంగల్ కవాత్‌కు మాదిగ

# మాదిగ ఉప కులాలు తరలిరండి

### ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ ఇన్చార్జి చిన్న సుబ్బారావు మాదిగ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో ఉత్తర కోస్తా ఆంధ్రా జిల్లాల ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ రాజకీయంగా మాదిగ,మాదిగ ఉప కులాలు అణగదొక్క పడుతుండడంతో మందకృష్ణ మాదిగ మా ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కేంద్రంలో ప్రధానితో మాట్లాడటం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన ఒకే ఒక కులం రెడ్డి కులం అని అన్నారు. ఈఎస్సీలకు దక్కాల్సిన 27 దళిత పథకాలను రాజ్యాంగానికి విరుద్ధంగా ఇప్పటివరకూ ఏ ముఖ్యమంత్రి సాహసం చేయని విధంగా మా పథకాలు దక్కకుండా జగన్ చేశారని ఆరోపించారు. డాక్టర్ సుధాకర్ కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు ఒక మేధావిని పిచ్చివాడిని చేసి నడిరోడ్డుపై పోలీసులతో చావకొట్టించారని,కర్నూలు జిల్లాలో డాక్టర్ లచ్చయ్యను పశువుల హాస్పిటల్ లో గొప్ప స్థాయికి వెళ్లాల్సిన డాక్టర్ను నలుగురు రెడ్లు కలిసి చంపిన వైనాన్ని భుజాన్ని వేసుకొని రెడ్డి కులాన్ని కాపాడటమే లక్ష్యంగా పరిపాలన జగన్మోహన్ రెడ్డి చేశారని అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు అధికార అహంతో వీధి సుబ్రహ్మణ్యం అనే దళితుడిని అతి కిరాతకంగా దారుణంగా హత్య చేసి డోరు డెలివరీ చేయడం నిజం కాదా అని అన్నారు. దేశమంతా అభిమానిస్తున్న మందకృష్ణ మాదిగ ఒక మచ్చలేని నిజమైన అంబేద్కర్ వారసుడని అలాంటి వ్యక్తికే జగన్ అపాయింట్మెంట్ ఇవ్వాలని కోరితే జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. మాదిగ,మాదిగ ఉప కులాల నాయకుడైన మందకృష్ణ మాదిగను అవమానించినందుకే మేమంతా ఒకటై ఓడించామన్నారు. జగన్ పరిపాలనలో పవన్ కళ్యాణ్ ఎన్నో అవమానాలు పడ్డారని కాపు జాతి ఔన్నత్యాన్ని



పెంచుతూ వారికి న్యాయం చేస్తూ మాదిగ,మాదిగ ఉపకులాల వారికి వర్గీకరణలో న్యాయం చేస్తామని మాట ఇచ్చారన్నారు. అలాగే రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడుకు పవన్ కళ్యాణ్ అండగా నిలబడ్డారన్నారు. మా జాతి బిడ్డలు డిగ్రీలు చదివి ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఏళ్ల తరబడి ఆవేదన చెందుతున్న మాకు మంచి రోజులు వస్తాయని నమ్మి ఈ రోజున కూటమి విజయానికి సహకరించామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా,నియోజకవర్గాల వారీగా రాబోయే స్థానిక ఎన్నికల్లో మాకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలని చంద్రబాబు నాయుడుని,పవన్ కళ్యాణ్ ని కోరుతున్నామన్నారు. గతంలో మాకు అన్యాయం చేసిన నాయకుల మాదిరిగా కాకుండా కూటమి మాకు న్యాయం చేసి రాజకీయ భవిష్యత్తును కల్పించాలని కోరుతున్నానని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లాల వారీగా,రాష్ట్ర వారీగా, మండలాల వారీగా కూటమి కోసం మాత్రమే పనిచేసిన వారిని మేము ప్రత్యేకంగా గుర్తించి ఎమ్మార్పీఎస్ కమిటీల పదవులు ఇస్తున్నామన్నారు. 2024 జూలై 7న వరంగల్లో జరగబోయే ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ కవాత్ కు మాదిగ,మాదిగ ఉప కులాల వారందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారానికి మందకృష్ణ మాదిగకు ప్రత్యేక పిలుపు వచ్చిందంటే మనం ఎంతో ఆనంద పడాల్సిన అవసరం ఉందని అన్నారు. మందకృష్ణ మాదిగపై ఎవరైనా నోరు పారేసుకుంటే వారికి దేహ శుద్ధి చేస్తామని అన్నారు. జూలై 7వ తారీకు లోపే వర్గీకరణ సుప్రీంకోర్టులో జరగబోతుందని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వరంగల్లో జరిగే విజయోత్సవ సభకు ప్రతి మాదిగ,మాదిగ జాతి ఉపకులాల బిడ్డలందరూ బ్లాక్ షర్టు,బ్లాక్ కండువా,బ్లాక్ క్యాప్, బ్లాక్ షూ అలాగే వైట్ షర్ట్ వేసుకుని తప్పనిసరిగా హాజరుకావాలని చిన్న సుబ్బారావు మాదిగ పిలుపునిచ్చారు. వర్గీకరణ ప్రక్రియ వలన నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు ఉద్యోగస్తుల పిల్లలు ఎస్సీలలో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ మరింత ఉన్నతి పదవులను,ఉన్నతి ఉద్యోగ స్థాయిలో ఎదుగుతున్నారని అన్నారు. అణగారిన మాదిగ, మాదిగ ఉప కులాల వారు ఎటువంటి అభివృద్ధి లేకుండా జీవిస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ,నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ తోనే మన జీవితాలు బాగుపడతాయని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజానగరం నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే అయిన బత్తుల బలరామకృష్ణకు మాదిగ,మాదిగ ఉపకులాల వారు త్వరలోనే సన్మాన సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాల వారందరూ హాజరుకావాలని సుబ్బారావు మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనా నాయకులు బంటుపల్లి ఏసు,రాజమండ్రి రూరల్ ఎం ఎస్ పి మాండ్రు వెంకన్న,ఎం ఎస్ పి నాయకులు పల్లేటి ఏసురత్నం,ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బంగారుపు శేఖర్ బాబు,సీతానగరం మండల మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు సనమండ్ర లాజరు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ వజ్ర గణపతి ఆలయ పదో వార్షికోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక 23వ వార్డు నందివాడ వారి వీధిలోని శ్రీ వజ్ర గణపతి ఆలయం పదో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సూర్య కుమారి దంపతులు పండ్ల రసాలతో, పంచామృతాలతో గణపతికి అభిషేకం చేశారు. అర్చకులు బుజ్జి అభిషేకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వాకచర్ల జయలక్ష్మి, యత్తిరాజ్ సంపత కుమార్, రేణుక దంపతులు, యత్తిరాజ్ సత్యనారాయణ, సుమ దంపతులు, పెరుమళ్ళ గోపాల్, పెరుమళ్ళ సత్యనారాయణ, మద్దుల శ్రీనివాస్, వాణి దంపతులు, గొల్లపూడి రామకృష్ణ, కారుమూరి వీర్రాజు, చుండూరి నరసింహారావు,తులసి, ఆలయకమిటీ సభ్యులు పేరూరి మహేంద్ర , నట్టా బాబీ,భీమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 12 న నూతన ప్రభుత్వం ఏర్పాటు

**పండుగ వాతావరణంలో రెండు రోజుల పాటు లైటింగ్**
**ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతున్న వారి కోసం ఏర్పాట్లు**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
జూన్ 12 న నూతన ప్రభుత్వం ఏర్పాటు సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని ఒక పండుగ వాతావరణంలో రెండు రోజుల పాటు లైటింగ్ ఏర్పాట్లు చురుగ్గా ఏర్పాటు చెయ్యడం జరిగిందని, అదే విధంగా జిల్లా నుంచి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతున్న వారి కోసం తగిన ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత తెలియ చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొనే ప్రముఖులకు వి ఐ పి పాసులు జారీ చెయ్యడం జరిగిందని, సంబంధిత శాసన సభ్యుల ద్వారా వాటిని అందచెయ్యాల్సి ఉంటుందన్నారు. దేశ ప్రధాని ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు తెలియ చేశారు. ఆమేరకు జిల్లా నుంచి వెళ్లే వ్యక్తులు ముందుగా సభా ప్రాంగణానికి చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో హెడ్ క్వార్టర్స్ లో, మండల హెడ్ క్వార్టర్స్ లో నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం కార్యక్రమం 29 ప్రదేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కోసం తగిన ఏర్పాట్లు చెయ్యడం జరుగుతున్నట్లు మాధవీలత తెలియ చేశారు. సంబంధిత ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు కోసం తగిన ముందస్తు చర్యలు ఈరోజు రాత్రికే పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్, ఆర్ ఎం సి, ఆర్డీవో, పశు సంవర్థక శాఖ కార్యాలయాల్లో, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, జిల్లా విద్యా అధికారి కార్యాలయం, ఆర్ట్స్ కళాశాల, నన్నయ్య యూనివర్సిటీ, గంధం గనిరాజు సెంటర్, వై జంక్షన్, లాలా చెరువు తదితర ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని అధికారులు వివరించారు. జూన్ 11. 12 తేదీల్లో ఆయా కార్యాలయాల్లో, ముఖ్య కూడళ్లలో విద్యుత్ కాంతులు వెదజల్లే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, డివిజనల్ అభివృద్ధి అధికారులు పి. వీణా దేవి, వి. శాంత మణి , హౌసింగ్ డి ఈ జి..పరశురామ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అద్భుతమైన విజయం సాధించాం

- మంచి మెజారిటీతో ఆదిరెడ్డి వాసు చరిత్ర సృష్టించారు
- అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం
- చంద్రబాబు ప్రమాణస్వీకారానికి వేలాదిగా వెళుతున్నాం
- మీడియా సమావేశంలో బుడ్డిగ మజ్జి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఈ సార్వత్రికి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అద్భుతమైన విజయం సాధించిందని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా,రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుడ్డిగ రాధా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో రాజమండ్రి అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి 72 వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన ఆదిరెడ్డి శ్రీనివాస్ చరిత్ర సృష్టించారన్నారు. గతంలో ఎవరూ ఇంతటి మెజారిటీ సాధించలేదన్నారు. 2019 ఎన్నికల్లో ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ 32 వేల మెజారిటీ సాధించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఇంతటి ఘన విజయం అందించిన ప్రజల రుణం తాము తీర్చుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న నాటి నుంచి ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వాటి పరిష్కారానికి విశేష కృషి చేశారన్నారు. ముఖ్యంగా ముంపు సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. మాజీ ఎంపీ భరత్ రామ్ తన అనాలోచిత నిర్ణయాలతో ఇరుకుగా మార్చేసిన రోడ్లను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇక రాజకీయాలు అయ్యిపోయాయని, అభివృద్ధిపైనే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టి పెడతారన్నారు. గాలి పార్టీ పని అయ్యిపోయిందని, ఆ పార్టీకి ఇక బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు. ఆ పార్టీకి చెందిన వారు చాలా మంది వివిధ పార్టీల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వైకాపా వమ్ము చేసిందన్నారు. ప్రతిపక్ష హోదా స్థాయి కూడా లేకుండా పోయిన వైకాపా 11 మంది అసెంబ్లీకి రావడానికి ఒక టెంపోవాన్ వంటిది సరిపోతుందన్నారు. అయినా ఏ ముఖం పెట్టుకుని అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా చేశారు. ఎటువంటి అవినీతి మచ్చ లేని వైకాపాకు ప్రస్తుతం ఈ గతి పట్టిందన్నారు. మజ్జి రాంబాబు చంద్రబాబును అన్యాయంగా [illegible] అభివృద్ధి... అభివృద్ధి అంటేనే టీడీపీ అని అన్నారు. ఇదే సూత్రం సంక్షేమానికి కూడా వర్తిస్తుందన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రజల క్షేమం కోసం మంచి పథకాలు అమలు చేశారని, ఆయన బాటలోనే పయనిస్తున్న చంద్రబాబు నాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, ఇప్పుడు అంతకు మించి పథకాలు అమలు చేయనున్నారన్నారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇటీవల మోరంపూడి ఫ్లై ఓవర్ వంతెన పరిశీలనకు వెళ్లిన నేపథ్యంలో అక్కడో చిన్న పొరపాటు జరిగిందని, దానికి ఆయనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. వంతెన నిర్మాణం పనులు పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించి ఆయన వచ్చేశారని తెలిపారు. గతంలో అమరావతి రైతులు నగరంలో పాదయాత్ర చేసిన సందర్భంగా మాజీ ఎంపీ భరత్ రామ్ ఆ పాదయాత్రను అడ్డుకునేందుకు చాలా ఆటంకాల సృష్టించారని గుర్తు చేశారు. దాడులు... దౌర్జన్యం చేయడం తమకు చేతకాదన్నారు. ప్రజలకు కేవలం మంచి చేయడమే తమకు తెలిసిన పనన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై అన్యాయంగా వేసిన పన్నులన్నింటినీ రద్దు చేస్తామన్నారు. భరత్ రామ్ ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నాశనం చేశారని ఆరోపించారు. బుధవారం జరగనున్న చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకారానికి తిలక్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం దగ్గర నుంచి బస్సులు, కార్లలో వేలాదిగా తరలివెళుతున్నామన్నారు. మీడియా సమావేశంలో నాయకులు సూరంపూడి శ్రీహరి,పోలాకి పరమేష్,అడ్డగర్ల ఆనంద్, బంగారు నాగేశ్వరరావు, చింతపల్లి నాని, సలాది ఆనంద్, పిల్లి శ్యామ్, శనపతి సత్తిబాబు, కిలపర్తి నాగభూషణం, కిస్టోఫర్, సిద్ధా త్రినాథ్, ఆర్ది లోకేష్, వారాది నాగబాబు, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**సామాన్య కార్యకర్త నుండి ఉన్నత పదవి**

## కేంద్రమంత్రిగా శ్రీనివాస్ వర్మ

**భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కు స్వాగతం పలికిన బీజేపీ జిల్లా ముఖ్య నాయకులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
నర్సాపురం పార్లమెంట్ సభ్యుడు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నేడు ప్రథమంగా రాజమండ్రి విచ్చేసిన సందర్భంగా ఉదయం రాజమండ్రి విమానాశ్రయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య నాయకులు వారికి ఘన స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు.కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన వారిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడబాల రామకృష్ణ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ , అసెంబ్లీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ,జిల్లా కోశాధికారి కొంతం కృష్ణ, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం దుష్యంత్ ,బీజేపీ నాయకులు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా బొమ్ముల దత్తు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి కార్యకర్తగా భారతీయ జనతా పార్టీకి సేవలను అందిస్తున్న భూపతిరాజు శ్రీనివాస్ వర్మకి కేంద్ర మంత్రిగా నియమిచడం బీజేపీ పార్టీ లో సామాన్య కార్యకర్త కూడా ఉన్నతి పదవులు పొందుతారు అనటానికి ఇదే నిదర్శనమని , రాష్ట్రంలో పార్టీ ఎదుగుదల కు ,రాష్ట్ర ప్రజలకు విశేషంగా సేవలు అందిస్తారని భావిస్తున్నామని అన్నారు.జూన్ 12 న నూతన ప్రభుత్వం ఏర్పాటు.

# నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

### ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:**
నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, మళ్లీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆర్టీఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14వ తేదీన రావాల్సిన నీట్ ఈ ఫలితాలను ఎన్నికల రిజల్ట్స్ రోజున హడావిడిగా విడుదల చేశారని ఆరోపించారు. నీట్లో ఆల్ ఇండియా స్థాయిలో 67 మంది ఫస్ట్ ర్యాంక్ సాధించారని, వారిలో మొత్తం 720 గాను 719, 718 మార్కులు సాధించారని, నీట్ చరిత్రలో ఇలాంటి ఫలితాలు ఎప్పుడు రాలేదన్నారు. అంతేగాకుండా ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకులు సాధించారని, ఎగ్జామ్ నిర్వహణలో జరిగిన లోపాలకు ఇదే నిదర్శనమన్నారు. టెక్నికల్ సమస్యల వలన పరీక్షను లేటుగా నిర్వహించి, నిర్ణీత సమయంలోనే పరీక్ష ముగించారని, దీంతో సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. హడావిడిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బాధిత విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలుపుతామని ప్రకటించారని, దీనివలన మెరిట్ స్టూడెంట్స్ తీవ్రంగా నష్టపోయారన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తున్న ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పై సీబీఐ విచారణ జరిపించాలని లేకుంటే ఆర్టీఐ ఇండియా నేతృత్వంలో ఆందోళనలు చేపడుతామని చంటి ముదిరాజ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజు, నమిండ్ల హరీష్, సాదబోయిన రాజు, అక్కెల్లి పవన్ కళ్యాణ్, కార్తీక్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వంగలపూడిలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. సీజనల్ గా వచ్చే వ్యాధులు పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి డాక్టర్ రజాక్ కంటి పరీక్షలు నిర్వహించి 31మందికి కళ్ళ అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. 8 మందికి ఆపరేషన్ సిఫారసు చేశారు.ముగ్గిరికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎం రాజు ,కంటి డాక్టర్ రజాక్, ఎం ఎల్ హెచ్ పి చక్రం ,ఏ ఎన్ ఎం స్వప్న ,ఆశాలు లక్ష్మి ,కుమారి , జ్యోతి పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ జూన్/ 12/2024




www.viswamvoice.com

# పండుగ వాతావరణంలో చంద్రబాబు ప్రమాణస్వీకారం









**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

2024 సాధారణ ఎన్నికల ఫలితాలు అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం బుధవారం కొలువు దీరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవాడ సమీపంలోని గన్నవరం వద్ద కేసారిపల్లిలో అత్యంత వైభవంగానిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల వద్ద ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు అందరూ వీక్షించేందుకు రాష్ట్ర యంత్రాంగం అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేసింది. ఇందులో భాగంగానే కాకినాడ జిల్లాలోని 19 మున్సిపాలిటీలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో యల్.ఇ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం అన్ని మున్సిపాలిటీల్లోని, పంచాయితీల ప్రధాన కేంద్రాల్లో ప్రారంభం అవుతుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు ఈ ఎల్ఈడి స్క్రీన్లు, టివి సెట్లను ఏర్పాటు చేశారు.


ఒక పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా ప్రభుత్వ భవనాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్, తాసిల్దార్ కార్యాలయాలు, మండల అభివృద్ధి అధికారుల కార్యాలయాలు, జిల్లా అధికారుల కార్యాలయాలు సోమవారం రాత్రి నుంచే విద్యుత్ వెలుగులతో మిరుమిట్లు గొలుపుతున్నాయి.అదేవిధంగా కాకినాడ జిల్లాలో ఆర్డీవో కార్యాలయాలతో పాటు అన్ని తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ అధికారుల కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, పిరమిట్లుగొలిపేలా విద్యుత్ కాంతిని ఏర్పాటు చేశారు.











రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా

## విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభుత్వ కార్యాలయాలు





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న ప్రమాణస్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగు రంగుల విద్యుత్ దీపాలతో కాకినాడ కలెక్టర్ కార్యాలయాన్ని అలంకరించారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో ఆర్డీవో కార్యాలయాలతో పాటు అన్ని తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ అధికారుల కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, పిరమిట్లుగొలిపేలా విద్యుత్ కాంతిని ఏర్పాటు చేశారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన

## లీలాకృష్ణ , ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన సందర్భంగా పవన్ కళ్యాణ్ కు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి, రాష్ట్ర రాజకీయాల్లో కనీ విని ఎరుగని చారిత్రాత్మక విజయాన్ని జనసేనపార్టీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన వేగుళ్ళ జోగేశ్వరరావుకి ఆయన అభినందలు తెలిపారు. కూటమి అభ్యర్థి విజయంలో కీలకపాత్ర పోషించిన వేగుళ్ళ లీలాకృష్ణకి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.


శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దర్శించుకున్న

## డిప్యూటీ కలెక్టర్, పిడి హౌసింగ్ సత్యనారాయణ



కొత్తపేట జూన్ 11. విశ్వం వాయిస్ న్యూస్. మందపల్లి శ్రీ మందీశ్వర (శనీశ్వర) స్వామి దర్శనానికి వచ్చిన యన్‌వివి సత్యనారాయణ డిప్యూటీ కలెక్టర్ పి. డి., హౌసింగ్, కాకినాడ వారు అభిషేకం మరియు శ్రీ స్వామి వారి దర్శనార్ధం విచ్చేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు, వేదంపండితులు స్వాగతం పలికి, అభిషేకం చేయించి వేదాశీర్చనం చేసి, శ్రీ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసియున్నారు. అని ఆలయ కార్యనిర్వహణ అధికారులు తెలియజేశారు.

## లోకేష్‌ను కలిసిన వేగుళ్ల



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ను మండపేట నియోజక వర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ ఏ కన్వెషన్ హాల్ లో టిడిపి,బిజెపి, జన సేన ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ను కలిశారు. మంగళగిరి లో గెలవడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా యువ గళం నిర్వహించి పార్టీ విజయానికి కృషి చేశారని అభినందించారు. వరసగా నాల్గవసారి ఎమ్మెల్యే గా గెలిచారని జోగేశ్వరరావు ను ప్రత్యేకంగా లోకేష్ అభినందించారు.




స్టూడెంట్ కిట్లను పాఠశాలలకు

## సరఫరా చేయండి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్టూడెంట్ కిట్లలో భాగంగా మండల స్టాక్ పాయింట్లకు వచ్చిన వస్తువులను పాఠశాలలకు తరలించాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ మండల స్టాక్ పాయింట్‌ను ఆయన మంగళవారం సందర్శించారు. మండల స్టాక్ పాయింట్‌ను సందర్శించిన ఏఎంవో రాంబాబు మండల స్టాక్ పాయింట్‌కు ఇప్పటి వరకు వచ్చిన వస్తువుల వివరాలను ఎంఈవో-2 సూర్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టులు మండల స్టాక్ పాయింట్‌కు రాగా, వాటిని పాఠశాలల వారీగా విభజించామన్నారు. యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, డిక్షనరీలు, షూస్ రావాల్సి ఉందన్నారు. స్టూడెంట్ కిట్‌లో వస్తువులను పాఠశాలలకు తరలించే విషయమై ఏఎంవో రాంబాబు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో కార్యాలయ ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎస్.రామారావు, అకౌంటెంట్ సత్యనారాయణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎ.కృష్ణమూర్తి, సీఆర్పీలు కె.రాములు, వి.సీతాధనలక్ష్మి, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## సరస్వతీ పుత్రుడు సత్యసాయి

ఏపీ ఈఏపీ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణానికి చెందిన పదవ వార్డు కౌన్సిలర్ సిరంగు జ్యోతి ఈశ్వరరావు దంపతుల కుమారుడు మధు సత్య సాయికి వరుస విజయాలు అందించి సరస్వతి దేవి కటాక్షిస్తోంది. ఇటీవల జరిగిన నీట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకు సాధించిన సత్యసాయి మరో విజయాన్ని సొంతం చేసుకున్నాడు. సరస్వతి దేవి ఆశీస్సులు మెండుగా ఉన్న సత్యసాయి ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు కూడా రాశాడు. మంగళవారం వాటి ఫలితాలు వెలువడటంతో అందులోనూ 281వ ర్యాంకును సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. వరుస విజయాలు అందుకుంటున్న తమ కుమారుడు సత్యసాయి ప్రతిభకు తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సత్యసాయిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని వార్డు పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. సత్య సాయి మాట్లాడుతూ తాను నీట్ ద్వారా ఎంబీబీఎస్ చదివి డాక్టర్ నవుతానని చెప్పాడు. తన తల్లిదండ్రుల మాదిరిగానే డాక్టర్ నై ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పాడు. ఏపీ ఈఏపీ సెట్ ఫలితాల్లో ర్యాంకు పొందినప్పటికీ నీట్ వైపు అడుగులు వేస్తున్నట్టు తెలిపాడు.

పదోతరగతి విద్యార్థుల ఉచిత వేసవి

## శిక్షణాతరగతులు ముగింపు

బి.వి.కె ట్రస్ట్, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో
వేసవి సెలవుల్లో విలువైన క్లాసులు జరిగాయి - విద్యార్థులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బాలాజీ దాస్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా బాలాజీ దాస్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 9వ తరగతి పూర్తి చేసుకుని పదో తరగతిలో అడుగుపెట్టే విద్యార్థులకు ఉచితంగా వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం మరియు పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడానికి ఈ వేసవి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయి అన్నారు. రాజమహేంద్రవరం నగరంలో ఉన్న 18 ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు ఎస్ కే వి టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మే 16 నుండి జూన్ 10 వరకు ఉచితంగా శిక్షణా తరగతులు జరిగాయాని తెలిపారు. 200 మంది విద్యార్థులు ఈ శిక్షణా తరగతులను ఉపయోగించుకున్నారని తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టి.ఎఫ్) జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ యూ. టి. ఎఫ్ సంఘం కు ఉన్న సామజిక స్పృహ నిన్నదాన్ని ఆచరణలో పెట్టి విద్యార్థులకు సెలవుల్లో ఉచితంగా తరగతులు బోదించడానికి ఉపాధ్యాయులు హాజరయ్యారని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ ను బోదించిన విజయబాబు,శ్రీనుబాబు,ఫీజికల్ సైన్స్ బోదించిన కృష్ణ కుమార్, శేఖర్, కెల్ల.శ్రీనివాస్ లు తరగతులు బోధించారని తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ తరగతులు చాలా ఉపయోగపడ్డాయాని, తరగుతులు బాగా అర్థం అయ్యే విధంగా బోధించారాని అన్నారు. తరగతులతో పాటు పాటలు, నృత్యం నేర్పారని,విజ్ఞాన యాత్రకు తీసుకుని వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.వి.టీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, యుటిఎఫ్ నాయకులు విజయబాబు, శేఖర్, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా, గోదావరి బాలోత్సవం బాధ్యులు పి.తులసి మరియు విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

రూ. 10 కోట్లతో బయోమెథనేషన్ ప్లాంట్

## పనుల వేగవంతానికి చర్యలు

కమిషనర్ జే.వెంకటరావు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తడి చెత్త నుంచి సీఎన్‌జీ గ్యాస్‌ను ఉత్పత్తి చేసే బయోమెథనేషన్ ప్లాంట్ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చొల్లంగి గ్రామంలో 6.45 ఎకరాల విస్తీర్ణంలో ఈ బయోమెథనేషన్ ప్లాంట్ నిర్మాణం అవుతుందన్నారు. తడి చెత్త నుంచి సీఎన్‌జీ గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు సంబంధించి హెచ్‌ఆర్ స్వేర్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు వర్క్ ఆర్డర్ కూడా ఇచ్చాము అన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ సమస్యలు, ఇతర అంశాలను సత్వరమే పరిష్కరించి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజు 40 టన్నుల తడిచెత్తను ప్రోసెసింగ్ చేసి దాని ద్వారా గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు ఈప్లాంట్ ఏర్పాటు అవుతుందన్నారు. ఈ సందర్భంగా బయోమెథనేషన్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రగతిపై అక్కడి అధికారులు, కాంట్రాక్టు పొందిన సంస్థ ప్రతినిధులతో కమిషనర్ చర్చించారు. ఆయన వెంట డిఈ రామారావు, ఇతర అధికారులు ఉన్నారు.

### తెలుగుదేశంలోని అరాచక శక్తులపై

# చర్యలు తీసుకోండి

**రాజమండ్రి అడిషనల్ ఎస్పీకి మాజీ ఎంపీ భరత్ ఫిర్యాదు**

**సాక్ష్యాధారాలు సమర్పించిన మాజీ ఎంపీ**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందే తమ ఇష్టా రాజ్యంగా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్న పచ్చ మూకలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మంగళ వారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అడిషనల్ ఎస్పీ సార్కర్ కు ఈ మేరకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అలాగే మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిలాఫలకాన్ని టీడీపీ శ్రేణులు ధ్వంసం చేస్తున్న వీడియోలు, సీసీ ఫుటేజీ, పెన్ డ్రైవ్ తదితర ఆధారాలను అడిషనల్ ఎస్పీకి ఈ సందర్భంగా మాజీ ఎంపీ అందజేశారు. సీతంపేట మూలగొయ్యికి చెందిన సాయి అనే యువకుడిపై టీడీపీకి చెందిన కొంతమంది మారణాయుధాలతో దాడిచేశారని, బాధితుని తలకు నాలుగు కుట్లు పడ్డాయని అడిషనల్ ఎస్పీకి మాజీ ఎంపీ వివరించారు. గాయపడ్డ సాయిని అడిషనల్ ఎస్పీకి చూపించారు. ఇటువంటి విష సంస్కృతి గతంలో రాజమండ్రిలో లేదని మాజీ ఎంపీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారిని భరత్ కోరారు. పోలీసులు తగు చర్యలు తీసుకుంటారనే ఆశిస్తున్నానని, న్యాయం జరగకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని విలేఖర్లు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మాజీ ఎంపీ భరత్ చెప్పారు. ఇటువంటి దాడులు మళ్ళా మళ్ళా నగరంలో జరగకూడదనే పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.అధికారం ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ సహించేది లేదన్నారు. రాజమండ్రి నగరంలో ప్రశాంత వాతావరణం కొనసాగాలన్నదే తమ అభిలాష అన్నారు. క్రమ శిక్షణ గల పార్టీ అని చెప్పే రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రోద్భలంతోనే మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిలాఫలకాన్ని పచ్చ మూకలు ధ్వంసం చేశారని, వారందరి పేర్లూ అడిషనల్ ఎస్పీకి అందజేశామన్నారు.టీడీపీ క్రమశిక్షణ ఇదేనా అని భరత్ ప్రశ్నించారు.మాజీ ఎంపీ భరత్ వెంట నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఆ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి,వైసీపీ నేతలు నక్కా శ్రీనగేష్, ఎన్వీ శ్రీనివాస్,మార్తి నాగేశ్వరరావు,పీత రామకృష్ణ,కాటం రజినీకాంత్,అరె చిన్ని, తదితరులు ఉన్నారు.

# వైసీపీ శ్రేణులకు పూర్తి అండగా ఉంటాం

## టీడీపీ పాలన చూస్తాం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఉద్యమిస్తాం.. రాజమండ్రి మాజీ ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై టీడీపీ కక్షపూరితంగా వ్యవహరిస్తే ప్రతిఘటిస్తామని, పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ భరోసా ఇచ్చారు. మంగళ వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో టీడీపీ శ్రేణుల విధ్వంసకర చర్యలపై అడిషనల్ ఎస్పీకి ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు అందరూ వస్తారని, కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే నాయకుని లక్షణం అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. జగనన్న ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడంతో పాటు పార్టీ పటిష్టతకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి మాజీ ఎంపీ మురళీమోహన్ హయాంలో శాంక్షన్ అయిన మాట వాస్తవమేనని, అయితే నేషనల్ హైవే అధికారులు పరిశీలించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి అవసరం లేదని నివేదిక కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఎఫ్ఓబీ కేన్సిల్ అయిందన్నారు. బ్రిడ్జి కేన్సిల్ అయినప్పుడు టీడీపీ నేతలు



ఎందుకు మౌనం వహించారని భరత్ ప్రశ్నించారు. నేను ఎంపీ అయిన తరువాత కేంద్రంలో అగ్ర నేతలను, సంబంధిత కేంద్ర మంత్రిని, నేషనల్ హైవే అధికారులను స్వయంగా కలుసుకుని ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఆవశ్యతకతను పదే పదే వివరించి ఒప్పించానన్నారు. రీ శాంక్షన్ చేయించానని చెప్పారు. స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని తీసుకొచ్చి మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన చేయించానని తెలిపారు. టీడీపీ శ్రేణులు ధ్వంసం చేసిన శిలాఫలకంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్లు కూడా ఉన్నాయ న్నారు. ఒక వైపు బీజేపీతో స్నేహం ఉన్నట్లు నటిస్తూనే ఆ పార్టీ అగ్ర నేతల పేర్లు ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేయించడం ఇదేమి కుట్ర అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చే వరకేనా బీజేపీ అవసరం అని ప్రశ్నించారు. అందితే జుత్తు లేకుంటే కాళ్ళు పట్టుకోవడం టీడీపీ నేతలకు అలవాటేనని అన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన టీడీపీ చంద్రబాబు పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఏ మేరకు అందజేస్తుందో గమని స్తామని చెప్పారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అమలు చేస్తే మంచిదేనని, లేకుంటే ప్రజల తరపున ఉద్యమిస్తామని మాజీ ఎంపీ భరత్ హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరేడు నెలలు చూస్తామని, ప్రజల కష్ట నష్టాలు పట్టించుకోకుంటే ప్రజా ఉద్యమ బాట పడతామని భరత్ తెలిపారు. ఈయన వెంట నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఆ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైసీపీ నేతలు నక్కా శ్రీనగేష్, ఎన్వీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల అవకతవకలపై ఇక అంతేనా !

**రాజమండ్రి పార్లమెంట్ ఎన్నికను రద్దు చేయండి.**
**ఈ వి ఎం ల పనితీరు పై అనుమానాలు .**
**మోడీ ఈ వి ఎంలతో ప్రజాస్వామ్యంలో గెలవలేదు.**
**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేడా శ్రీనివాస్,సంచలన ఆరోపణ..**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:**
పురందేశ్వరి ఎన్నిక చెల్లదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికలు నిర్వహించటంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని,అనేక అధికార దుర్వినియోగ చర్యలకు పాల్పడిందని, గత 50 ఏళ్ల చరిత్రలో ఎన్నడు ఇలాంటి ఎన్నికల నిర్వహణ వుండలేదు, వినలేదు అని, ఇప్పుడు జరిగిన ఎన్నికలు పచ్చి బూటకపు ఎన్నికలని,ఈ ధఫా ఎన్నికల్లో ఓటు ఓటరు , వేసుకున్నాడో ఈ వి ఎం ఆటోమెటిక్ ప్రోగ్రాం ద్వారా కట్ ఆఫ్ ఓట్లు వేసుకున్నాయో నన్నే అనుమానాలు ఓటర్లను వెంటాడు తున్నాయని,ఎన్నికల సంఘానికి రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు నమోదు కాబడినా ఏ ఒక్క పిర్యాదు పైనా నేటికీ స్పందించకపోవటం ఓటర్లు దురదృ ష్టంగా బావిస్తున్నారని ఆయన తీవ్ర మనస్థాపానికి గురైయ్యారు. దేశ వ్యాప్తంగా అనేక పోలింగ్ స్టేషన్ల లో ఈ వి ఎంలు మోరాయించాయని, ఈ దఫా ఎన్నికల నిర్వహణలో ఓటుకు పెద్దగా గొప్యత లేకుండా పోయిందని, ఈ వి ఎం లలో పోలయ్యిన ఓట్లు సంఖ్యకు, పోటి చేసిన అభ్యర్ధులకు పోలయ్యిన ఓట్ల సంఖ్యను మొత్తంగా లెక్కపెడితే అనేక చోట్ల కూడికలు తేడా వచ్చినవని, కొన్ని చోట్ల రి ట ర్నిం గ్ అధికారుల అవకతవక లను ప్రశ్నించినా, జరిగిన సాంకేతిక మోసాన్ని గుర్తించినా అలాంటి వారికి కొన్ని ఓట్లు కలుపుతున్నాం అంటు విచిత్రమైన విధులు నిర్వహించిన ఘటనలుఎదురైయ్యాయని, అలాంటి ఘటనలపై ఇప్పటికే ఫిర్యాదులు కూడా దాఖలు కాబడినట్టు తెలుస్తున్నాయని, ఎన్నికలు ప్రజా స్వామ్య బద్ధంగా జరగలేదని, తూ తూ మంత్రంగా ఎన్నికలు నిర్వహించి మమా అనిపించే సారని, ముందస్తు వ్యూహంలో భాగంగా బలహీనంగా వున్న ప్రాంతాల్లో అనర్హులను సైతం గెలిచినట్టు అధికారిక ప్రకటన జరిపి ప్రజాస్వామ్య ఎన్నికలను పూర్తిగా కలుషితం చేసేసారని , ఈ అతిపెద్ద ఎన్నికల మోసాన్ని భహిర్గతం చేయగల నేర పరిశోధన సంస్థ భారతదే ̆మని, ఎన్నికల కుట్రలో భాగంగానే మోడీ సర్కార్ ఎన్నికల నిర్వహణ పేనల్ లో ముగ్గురు సభ్యుల్లో ఒకరైన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ని తొలగించి ఆ స్థానంలో మోడీ కేబినెట్ లో మంత్రిని నియమించారని, ఇదంతా వ్యూహాత్మకం గానే ముందుగా ఎన్నికల సంఘాన్ని మోడీ సర్కార్ కంట్రోల్ లోకి తీసుకుని ఎన్నికల మోసాలకు పాల్పడ్డారాని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు. ఎన్నికల సంఘం వారు రాజమండ్రి లో "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేసిన నాకు "గాజు గ్లాస్" గుర్తు కేటాయించారని ,ఆ గుర్తుతో ప్రచారంలో వున్న నన్ను రెండు రోజులు అనంతరం నా ప్రమేయం లేకుండానే , నా వివరణ కూడా తీసుకోకుండానే నాకు కేటాయించిన గాజుగ్లాస్ గుర్తును రద్దు చేసేసారని , ఆస్థానంలో ఎన్నికల అధికారి నా ఇష్టం తెలుసుకోకుండానే "గ్యాస్ సిలెండర్" గుర్తును నాకు కేటాయించటం జరిగి పోయిందని ,అప్పటికే గాజుగ్లాస్ గుర్తుతో నేను విస్తృత ప్రచారంలో వున్నానని , ఓటర్లు నాకు ఎక్కువ శాతం మొగ్గు చూపుతారనే భయంతో ఎన్నికల సంఘం పై చాలా పెద్ద స్థాయిలో ఒత్తిడి తెచ్చి బారి మొత్తంలో అవినీతి ముడుపులు చేతులు మార్చి ఎన్నికల సంఘంతో అధికార దుర్వినియోగానికి పాల్పడే చర్యలు చేయించారని , తద్వారా పురందేశ్వరి అక్రమ గెలుపుకు సహకరించారని ,యావత్ భారతదేశంలోనే కేటాయించిన ఎన్నికల గుర్తును ప్రచారం మధ్యలో మార్చేసిన ఘటన రాజమండ్రి పార్లమెంట్ స్థానం లోనే జరిగిందని , ఎన్నికల అక్రమాలకు ఇంతకంటే తర్కాణం ఉంటుందా ! అని , ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల సంఘం పూర్తిగా వారి సొంత ప్రయోజనాలకు మార్గం చేసుకుందని, ఇలాంటి అక్రమాలు గత 30 ఏళ్ల చరిత్రలో ఎన్నడు చూడలేదని, ఎన్నికల సంఘం అక్రమాలపై విచారణకు ఆదేశించి రాజమండ్రి పార్లమెంట్ ఎన్నిక విజయాన్ని రద్దు చేసి తిరిగి ఎన్నిక నిర్వహించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ డిమాండ్ చేసారు.

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెంద్యాల కామరాజు అధ్యక్షత వహించారు:**
ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు ,దూడ్డే సురేష్,వర్ధనపు శరత్ కుమార్,ఎం డి హుస్సేన్, దూడ్డే త్రినాద్, జిత్తుక అప్పన్న, వాడపల్లి జ్యోతిష్, దోషి నిషాంత్, కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్,కారుమూరి రత్నకుమారి, బసా సోనియా, ఖండవల్లి శ్రీనివాసరావు, సోర్నపూడి మహేష్, లంక వీర వెంకట సత్యనారాయణ, శీరపు పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం

### గెలిచాం అని విర్రవీగడం ఏ మాత్రం సరైన పద్ధతి కాదు

### కూటమి నాయకులు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆలమూరు మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఇంటి వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గెలుపును ఆస్వాదించడం అందరూ చేస్తారని, దానిని మేము కూడా స్వాగతిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుతారని అధికారం ఇస్తారని,కూటమి నాయకులు అది మరచి అధికారం వచ్చింది కదా అని గ్రామాలలో శిలాఫలకాలు ధ్వంసం చెయ్యడం, బాణసంచా, బాంబులు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల గృహాలలోకి వేసి వారి కుటుంబాలలో స్త్రీలు, చిన్నపిల్లలను భయభ్రాంతులకు గురిచేయడం చేస్తున్నారని, ఏదైనా మితిమీరితే ప్రమాదం అని గుర్తెరగాలని చిర్ల హితవుపలికారు. మా కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే చేతులు ముడుచుకుని కూర్చునే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.నిజం గడప దాటేలోగా అబద్ధం ఊరుచుట్టి వస్తుంది అని, ఇదే 2024 ఎన్నికలలో జరిగింది అని, ప్రజలు నిజం నిలకడమీద తెలుసుకుంటారని చిర్ల అన్నారు.ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషిచేయ్యండి అంతే కాని విధ్వంశకాండ చెయ్యడానికి కాదు అని అన్నారు.గతంలో నియోజకవర్గంలో 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచామని కానీ ఎప్పుడూ ఇలాంటి నీచ సంస్కృతి అవలంభించలేదని, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం అని, గెలిచాం అని విర్రవీగడం ఏ మాత్రం సరైన పద్ధతి కాదు అని అన్నారు.

## మండపేట సూర్య కన్వర్షన్ హాల్ లో

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం కమిషనర్ రాము

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారం మహోత్సవం ప్రత్యక్ష ప్రసారం చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ బి రాము మీడియా కు తెలిపారు. చంద్ర బాబు ,కూటమి మంత్రివర్గ ప్రమాణ స్వీకారం విజయవాడ లో రేపు నిర్వహిస్తున్న సందర్భం గా ఈ కార్యక్రమం టివి లో విక్షించేలా మండపేట సూర్య కన్వర్షన్ హాల్ లో బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10.30 నుండి కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ప్రత్యక్ష ప్రసారం చేస్తామని చెప్పారు.ప్రజలు పెద్ద తెర పై ప్రమాణ స్వీకారం కార్యక్రమం విక్షేందుకు విచ్చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మైక్రోఆర్ట్స్ చేసి అనేక రికార్డులు అవార్డులు

## మీరాకిల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో కృష్ణవంశీ కి దక్కిన చోటు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్. :**
డా.బీఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లాకి చెందిన పెద్దింటి కృష్ణ వంశీ చిన్నతనంలోనే ఒక పక్క చదువు తూ మరో పక్క శుద్ధముక్క, సబ్బుబిళ్ల ,పెన్సిల్ ముల్లు వంటి వాటిపై బొమ్మలు చెక్కడం కరెంట్ బల్బులో అగ్గిపెట్టి, హిందూ దేవాలయం, ఎర్రకోట, ఇండియా గేట్, బొమ్మలు తయారు చేయడం బియ్యపు గింజపై జాతీయ జెండా చెక్కడం వంటి ఎన్నో మైక్రోఆర్ట్స్ చేసి అనేక రికార్డులు అవార్డులు సాధించారు అంతేకాకుండా జర్నలిస్ట్ గా పనిచేస్తూ సినిమా మీద మక్కువతో సినిమా రంగంలో అడుగుపెట్టారు కృష్ణవంశీ గతంలో కరెంటు బల్బులో ఎర్రకోట, ఇండియాగేట్, హిందుదేవాలయం నమూనాలను తయారు చేసినందుకు మీరాకిల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నమోదు చేసినట్లు మీరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అధినేత తిమ్మిరి రవీంద్ర ధ్రువీకరణ పత్రం పంపినట్లు కృష్ణ వంశీ తెలిపారు.




MIRACLES WORLD RECORDS
www.miraclesworldrecords.com
MWR CONFIRMATION LETTER
Date : 11-06-2024
TO,
Peddinti Krishna vamshi ,
Kothapet,
Dr.BR Ambedkar Konaseema District ,
A.P , INDIA,
Congratulations..
you had successfully created a new world record for "Red Fort, India gate, and Hindu temple in 60 watts electric bulb" and it has been accepted by my team in MIRACLES WORLD RECORDS . your record claim will be considered for inclusion in the www.miraclesworldrecords.com
your record claim id no: MWRR1417 /24
The record details of your achievement have been entered into our MIRACLES WORLD RECORDS data base as follows:.......
Red Fort, India gate, and Hindu temple in 60 watts electric bulb
Made models of India gate, Errakota and Temple inside the 60 watts electric bulb Peddinti Krishna vamshi of Kothapet, Dr. BR Ambedkar Konaseema District , A.P made these models with pencil rubber material within 3 hours.

### భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి

# 108 కొబ్బరికాయల మొక్కు తీర్చుకున్న మురళీకృష్ణ



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో కూటమి, కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు, రాజమహేంద్రవరం రూరల్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన విజయాలు నమోదు చేసి కొత్త చరిత్ర రాసిన సందర్భంలో ఆలమూరు శ్రీమంతుడు, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు తనయుడు యువ నాయకుడు వంటిపల్లి మురళీకృష్ణ మండల కేంద్రమైన ఆలమూరు శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయల మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి, కొత్తపేట, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బండారు సత్యానందరావు విజయం సాధిస్తే ఆంజనేయ స్వామి వారికి 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కులు అఖండ విజయంతో మొక్కులు తీర్చుకుంటున్నమని తెలిపారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# జాతీయం- అంతర్జాతీయం

## ఏపీకి మోడీ వరాలు ఇస్తారా ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఏ రాష్ట్రానికి వెళ్లకుండా తొలి టూర్ ఏపీకే పెట్టుకున్నారు. దానికి సందర్భం కూడా చాలా బాగా కుదిరింది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అయింది. సీనియర్ నాయకుడు చంద్రబాబు నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరవుతున్న ప్రధాని మోడీ ఏమి మాట్లాడుతారు అన్న చర్చకు తెర లేచింది. మోడీ 2014 నుంచి అనేక సార్లు ఏపీకి వచ్చారు. ప్రధాని అభ్యర్థిగా ఆయన ఏపీని ఆదుకుంటామని చెప్పిన మాటలు జనాలకు ఇంకా గుర్తు ఉన్నాయి. ప్రత్యేక హెూదా విషయంలో బీజేపీ చేసిన విన్యాసాలు అన్నీ ఇన్నీ కావు. ఆఖరుకు అది ముగిసిన అధ్యాయం అనిపించారు. ఇపుడు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడానికి కూడా ఏపీనే మొదటిగా ఎంచుకున్నారు. ఏపీకి తలమాని కంగా ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని గత మూడేళ్ళుగా వధ్య శిల మీద నిలబెట్టారు. ఏ క్షణాన వేటు పడి ప్రైవేటూ అ వుతుందో తెలియదు. ఇక పోలవరం ప్రాజెక్ట్ కథ చెప్పుకుంటే ఏపీకే నగుబాటు. ఒక ప్రాజెక్ట్ పూర్తి చేయాలంటే దశాబ్ద కాలం పైగా పట్టడం అది కూడా జాతీయ ప్రాజెక్ట్ గా ఉండడం అంటే ఆలోచించాల్సిందే. విభజన నాడు ఇచ్చిన హామీలు కానీ ఏపీని అన్ని రకాలుగా ఆదుకుంటామని చేసిన బాసలు కానీ ఏవీ చాలా కాలంలో ఊసులో లేవు. కానీ ఏపీ మాత్రం మంచి మనసు చేసుకుని మోడీని ఆదరించింది. ఎన్డీయే కూటమికి అతి భారీ మెజారిటీ ఇచ్చి పట్టం కట్టింది. ఉత్తరాది రాష్ట్రాలు ఫేస్ టర్నింగ్ ఇచ్చుకున్న వేళ ఏపీయే బీజేపీని తలెత్తుకునేలా చేసింది. మోడీని మూడవసారి ప్రధానిని చేసి ఆయన సరికొత్త రికార్డుని సాధించడానికి ఉపయోగపడింది. ఇలా ఏపీ అన్ని రకాలుగా అండగా ఉన్నది. ప్రత్యేకించి 2024 ఎన్నికల్లో అయితే అది ఇంకా కీలకంగా మారిన వేళ బీజేపీకి ప్రాణ వాయువునే ఇచ్చింది. మరి ఇంత చేసి కేంద్రం వైపు ఆశగా ఎదురు చూస్తున్న ఏపీని ఆదుకోవడం దేశ పెద్దగా ప్రధానిగా గతంలో హామీ ఇచ్చిన నాయ కుడిగా మోడీ ధర్మం అని అంటున్నారు. ఏపీని ఆదుకోవడం నైతికంగా కూడా చాలా అవసరం. ఏపీ విషయంలో ఎంత చేసినా మిగిలిన రాష్ట్రాలు కూడా ఏమీ అనలేని పరిస్థితి. ఎందుకంటే దశాబ్దం క్రితం అడ్డ గోలు విభజన ఏపీ ఎంతలా అన్యాయం అయిందో దేశం మొత్తానికి తెలుసు. ఆ తరువాత పదేళ్ళుగా ఏపీ ఎంతలా నిర్లక్ష్యానికి గురి అయిందో కూడా తెలుసు. అందువల్ల ఏపీ విషయంలో మోడీ ఏమి చెబుతారు ఏ రకమైన వరాలు ఇస్తారు అన్న ఆసక్తి అందరిలో ఉంది. అమరావతి రాజధాని శంకుస్థాపనకు వచ్చినపుడు మట్టి నీళ్ళు ఇచ్చినట్లుగా చేయకుండా ధర్మ పన్నాలు వల్లించకుండా బీజేపీ పెద్దలు ఏపీకి తాము ఏమి చేయబోతోంది కచ్చితంగా చెప్పాలి. వీలు అయితే వరాలను వరసగా ప్రకటించాలి కూడా. ఏపీ సీఎం చంద్రబాబు అడగాలి అని చాలా మంది అంటున్నారు. ఆయన అడగడం కంటే మోడీ తానుగా ముందుకు వచ్చి ఏపీని దేశంలో ముందు భాగాన నిలబెట్టడానికి ఏమి చేస్తామో చెప్పడమే సబబు అని అంటున్నారు. ఏపీ గురించి బీజేపీకి తెలియనిది కాదు. అదే విధంగా చంద్రబాబు గతంలో ఎన్నో సార్లు అడిగి ఉన్నారు. కొత్త ముఖ్యమంత్రిగా మరోసారి కేంద్ర పెద్దల ముందు బాబు మాకు ఇది ఇవ్వండి అని చేయి చాచి అడిగే పరిస్థితి తేకుండా ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కాపాడేలా కేంద్రమే ముందుకు రావాలని అంటున్నారు. దీని వల్ల బీజేపీ ఖ్యాతి పెరుగుతుంది. అలాగే మాట నిలబెట్టుకున్న వారు అవుతారు. రేపటి రోజున ఏపీలో బీజేపీకి రాజకీయంగానూ మేలు జరుగుతుంది. బీజేపీ రేపటి ఆశలు అన్నీ తెలుగు రాష్ట్రాలే అయినపుడు బీజేపీ పెద్దలు ఎలాంటి శషబిషలకు తావు ఇవ్వకుండా ఏపీకి గట్టి మేలు తలపెట్టే ప్రకటనలు చేయాలి. వాటిని ఆచరణలో నిజం చేయాలి. అంతే తప్ప అంతా బాగుంది. ఏపీ గొప్పది అంటూ పడికట్టు పదాలు మాట్లాడితే మాత్రం అయిదు కోట్ల ఆంధ్రులు ఉస్సురనడం ఖాయం. అలాంటి పరిస్థితి రాకూడదనే అంతా కోరుకుంటున్నారు.

### లోక్‌సభలో కూర్చోనున్న

## భార్య భర్తల జోడీ..



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాలలో లోక్ సభకు సంబంధించిన ఎన్నికలు కూడా జరగాయి. సాధా రణంగా ఎన్నికలలో ఒకే కుటుం బం నుంచి గెలిచే అభ్యర్థులు చాలా అరుకుగా ఉంటారు. అలాంటిది ఒకే ఎన్నికలలో వేరువేరు స్థానాలు నుంచి గెలిచి లోక్ సభ లో అడుగుపెట్టే దంపతుల సంఖ్య చాలా తక్కువ. అయితే ఇలాంటి అరుదైన సంఘటన ఈసారి జరిగిన లోక్ సభ ఎన్నికల్లో చోటు చేసుకుంది. ఇంతకీ ఒకేసారి లోక్ సభ లోకి ఎంట్రీ ఇస్తున్న ఆ దంపతులు ఎవరో తెలుసుకుందామా.. ఈసారి యూపీ18వ లోక్ సభ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ తో పాటు ఆయన భార్య డింపుల్ యాదవ్ కూడా విజయ ఢంకా మోగించారు.ఈ నేపథ్యంలో ఒకేసారి లోక్ సభ లో అడుగుపెట్టనున్న ఈ జంట ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ సమాజ్వాదీ పార్టీ అధినేతగా, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం గా అందరికీ సుపరిచితుడే. అతని భార్య డింపుల్ యాదవ్ లోక్ సభ స్థానానికి ఎన్నిక కావడం ఇదే తొలి సారి. 2024 లోక్ సభ ఎన్నికల్లో అందుకే ఏమైనా విజయం తన ఖాతా లో వేసుకున్న డింపుల్ ఇప్పుడు భర్తతో కలిసి లోక్ సభ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. అఖిలేష్ కన్నౌజ్ నుంచి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. అతని భార్య డింపుల్ యాదవ్ మెయిన్పురి స్థానం నుంచి ఎంపీగా బరిలోకి దిగారు. తొలత ఆమె విజయం పై సందేహాలు ఉన్నప్పటికీ.. అంచనాలను తలకిందులు చేస్తూ భారీ మెజారిటీతో గెలుపు సొంతం చేసుకున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయ ఢంకా మోగించారు. అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచిన ఎస్పీ ఎంపీ గా డింపుల్ యాదవ్ మొదటి స్థానంలో నిలవగా, ఆమె భర్త రెండవ స్థానంలో ఉన్నారు. లోక్‌సభ చరిత్రలో ఇలా భార్యాభర్తలు కలిసి కూర్చోవడం ఇదే తొలిసారి . లోక్‌సభ కార్యకలాపాల సమయంలో వీరిద్దరూ సభకు కాబోతున్న నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి వీరిపైనే ఉంటుంది. 2019 లోక్ సభ ఎన్నికల్లో కూడా ఇద్దరూ కలిసి పోటీ చేశారు. అప్పుడు అఖిలేష్ యాదవ్ అజ్గంఘర్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. కన్నౌజ్ నుంచి పోటీ చేసిన డింపుల్ యాదవ్ ఓటమి పాలయ్యారు. ఎస్పీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో మెయిన్‌పురి సీటు ఖాళీ అయింది. దీంతో అక్కడి నుంచి జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసిన డింపుల్ యాదవ్ అనుప్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే ఈసారి కేవలం అఖిలేష్ యాదవ్ తన భార్యతో మాత్రమే లోక్ సభ కు హాజరు కావడం లేదు. అతనితోపాటు ఈసారి అతని ముగ్గురు సోదరులు కూడా ఎంపీలుగా సభకి రాబోతున్నారు. కన్నౌజ్ నుంచి అఖిలేష్ యాదవ్, మెయిన్పురి నుంచి డింపుల్ యాదవ్ తో పాటు అజంగఢ్ నుంచి ధర్మేంద్ర యాదవ్, ఫిరోజాబాద్ నుంచి అక్షయ్ యాదవ్, బదౌన్ నుంచి ఆదిత్య యాదవ్‌లు ఎంపీలుగా ఎన్నికయ్యారు. ఈ విధంగా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఎంపీలుగా ఒకేసారి లోక్ సభ లోకి అడుగుపెట్టడం మరొక సరికొత్త రికార్డు కి నాంది పలుకుతోంది.



### రూ.300 ఆభరణాలకు రూ.6 కోట్లు.. ఇండియాలో

## యూఎస్ మహిళకి చేదు అనుభవం

**జైపూర్ :** రాజస్థాన్ జైపూర్‌లోని జోహ్రీ బజార్ లో బంగారు నగల దుకాణం నడుపుతున్న గౌరవ్ పై యూఎస్ కు చెందిన చెరిష్ చీటింగ్ కేసు నమోదు చేసింది. అంతే కాకుండా ఇండియాలోని అమెరికా రాయబారి కార్యాలయంలో కూడా గౌరవ్ పై ఆమె ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే... 2022లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా గౌరవ్ సోనీ తో యూఎస్ కు చెందిన చెరిష్ కు పరిచయం ఏర్పడింది. గత రెండు సంవత్సరాలుగా గౌరవ్ వద్ద దాదాపుగా ఆరు కోట్ల రూపాయల విలువైన ఆభరణాలు కొనుగోలు చేసినట్లుగా చెరిష్ పేర్కొన్నారు. ఇటీవల అమెరికాలో జరిగిన ఒక ఎగ్జిబిషన్ లో ఆ ఆభరణాలు ప్రదర్శణకు ఉంచగా అవి అన్నీ కూడా నకిలీవి అని, గౌరవ్ తనను మోసం చేశాడు అని తెలిసిందని చెరిష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎంక్వైరీ మొదలు పెట్టారు. యూఎస్ రాయబార కార్యాలయం లో కూడా చెరిష్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో తక్షణమే కేసు నమోదు చేయాల్సిందిగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పోలీసులు గౌరవ్ మరియు అతడి తండ్రి కోసం గాలిస్తున్నారని స్థానిక మీడియా పేర్కొంది. చెరిష్ చేస్తున్న ఆరోపణ ను మొదట గౌరవ్ కొట్టి పారేశాడు. తాము ఎవరిని మోసం చేయలేదు అంటూ చెప్పే ప్రయత్నం చేశాడు. చివరకు అతడు కనిపించకుండి పోవడంతో వెండి ఆభరణాలకు బంగారు పూత పూసి రూ.300 ఆభరణాలను కోట్ల రూపాయలకు అమ్మినట్లు అంతా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్‌కి బాబు ఫోన్?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీ అధినేత చంద్ర బాబు వైసీపీ అధినేత వైఎస్ జగన్ కి ఫోన్ చేసారు. ఈ న్యూస్ ఒక విధంగా ఆశ్చర్యంగానే ఉంటుంది. ఎందుకంటే దేశంలో ఎక్కడా లేని విధంగా ఉప్పు నిప్పు మాదిరిగా ఏపీలో వైసీపీ టీడీపీల మధ్య రాజకీయాలు నడుస్తున్నాయి. అసెంబ్లీలో తప్ప బయట ఎక్కడా కలవకుండా ముఖాముఖాలు చూసుకోకుండా ఉండే రాజకీయం ఏపీకి మాత్రమే సొంతం. ఇదిలా ఉంటే చంద్రబాబు టీడీపీ కూటమిని నాయకత్వం వహించి అద్భుతమైన మెజారిటీని సాధించి అధికారంలోకి వచ్చారు. బాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వేళ ఆ కార్యక్రమానికి హాజరు కావాలని జగన్ ని కోరడం కోసం ఫోన్ కలిపారు. అయితే బాబు ఫోన్ కి జగన్ అందుబాటులోకి రాలేదని అంటున్నారు. ఒక విధంగా చూస్తే వైసీపీ బాబు ప్రమాణ స్వీకా రానికి హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నట్లుగా చెబుతు న్నారు. మరి జగన్ ఎందుకు అందుబాటులోకి రాలేదో వివరాలు తెలియడం లేదు. ఇదిలా ఉంటే 2019లో జగన్ సీఎం గా ప్రమాణం చేసిన సందర్భంలో బాబుకు జగన్ ఫోన్ చేశారు. తన ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని జగన్ బాబుని ఆనాడు కోరినట్లుగా ప్రచారంలో ఉంది. అయితే బాబు ఆనాడు హాజరు కాలేదు. ఇపుడు జగన్ కూడా హాజరయ్యే అవకాశాలు అసలు ఏమాత్రం లేవు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఇద్దరూ సీఎంలుగా చేసిన వారు. ఏపీని అగ్రభాగాన నిలబెట్టాలని ఒకే త్రాటి మీదకు వచ్చి కృషి చేయాల్సిన వేళ ఇలాంటివి మంచివేనా అన్న చర్చ అయితే సాగుతోంది. అయితే రాజకీయ పార్టీల స్టాండ్స్ వారికి ఉంటాయి. వాటిని ఎవరూ తప్పుపట్టాల్సింది లేదు. కానీ ఏ రాజకీయ పార్టీ అంతిమ లక్ష్యం అయినా ప్రజలకు మేలు చేయడం రాష్ట్రం కోసం దాని అభివృద్ధి కోసం పాటుపడడం, మరి ఆ విధంగా చూస్తే ఏపీ లోని రాజకీయ పక్షాలు అంతా ఒక్కటి కావాల్సి ఉంది. ప్రజల కోసం విభజనతో అన్ని విధాలుగా కునారిల్లిన ఏపీ కోసం పార్టీలకు రాజకీ యాలకు అతీతంగా అంతా చేతులు కలపాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఈ విషయంలో రానున్న రోజులలో ఏపీ పెద్దగా చంద్ర బాబు పూర్తి స్థాయిలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

### కేంద్రంలో తెలంగాణ మంత్రులు

## ఏం సాధిస్తారు?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** తెలంగాణ నుంచి తాజాగా ఇద్దరికి కేంద్రంలో మంత్రి పదవులు దక్కాయి. అయితే.. వాస్తవానికి గతం లోనూ ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారు. 2014-19 మధ్య కిషన్ రెడ్డి, దత్తాత్రేయలు కేంద్రంలో మంత్రులుగా ఉన్నారు. వీరివల్ల ఒరిగింది ఏమీ లేదనే విమర్శలు అప్పట్లో మూటగట్టుకున్నారు. ఇక, మోడీ 2.0లో కిషన్ రెడ్డికి మాత్రమే మంత్రి పదవి దక్కింది. అది కూడా.. పర్యాటక శాఖ స్వతంత్ర హెూదాలో కట్టబెట్టారు. దీంతో ఆయన పెద్దగా చేసేందుకు స్కోప్ లేకుండా పోయింది. ఇక, ఇప్పుడు ఫైర్ బ్రాండ్ బండి సంజయ్‌కి తొలిసారి, కిషన్ రెడ్డికి మరోసారి అవకాశం చిక్కింది. అయితే.. ఇప్పుడు కూడా.. ఏమేరకు వారు తెలంగాణకు సాయం చేస్తారనే విషయంలో సందేహాలు ముసురుకున్నా యి. దీనికి కారణం.. బండి సంజయ్.. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా అవకాశం చిక్కించుకున్నారు. కానీ, దీని వల్ల తెలంగాణకు పెద్దగా అవకాశం లేదు. తెలంగాణ వాదం.. కోరికలు.. ఇతరత్రా నెరవేర్చేందు కు పెద్దగా చాన్స్ ఉండే అవకాశం కనిపించడం లేదు. ఉన్నా కూడా.. బండి సంజయ్‌కు పరిమితమైన అవకాశాలు మాత్రమే ఉంటాయి. సికింద్రాబాద్ కంటో న్మెంటు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. అయితే.. దీనికి కూడా హెూం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా సంతకం అవసరం. చిత్రం ఏంటంటే.. గతంలో కిషన్ రెడ్డి కూడా సహాయ మంత్రిగా పనిచేశారు. కానీ, ఆయన కూడా ఈ సమస్యను పరిష్కరించలేక పోయారు. ఇక, బండి సంజయ్ ఏమేరకు సక్సెస్ అవుతారో చూడాలి. ఇక, తాజాగా మంత్రివర్గంలో మరో సారి చోటు దక్కించుకున్న కిషన్ రెడ్డికి.. బొగ్గు, గనుల శాఖను కేటాయిం చారు. ఇది ఒకరకంగా కీలకమైన శాఖేనని చెప్పాలి. ఎందుకంటే సింగరేణి బొగ్గు గని దేశంలో కెల్లా పెద్దది. దీనికి మరింత ప్రాధాన్యం పెంచేందుకు సమస్యలు తగ్గించేందుకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది.

### బక్రీద్ పండుగకు

## ఒంటెలను వధించకూడదు

**కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎస్.సత్యనారాయణ**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బక్రీద్ పండుగ రోజున ఒంటెలను వధించకూడదని కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. 1960 సంవత్సరంలో జంతువుల సంక్షేమ పరిరక్షణకు భారత దేశంలో జంతు సంక్షేమ చట్టాన్ని రూపొందించారని. ఈ చట్టాన్ని జంతు క్రూరత్వ నివారణ చట్టం 1960గా పేర్కొంటున్నారని, ఒంటెలను వధించడం ఈ చట్టం ప్రకారం నేరమని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేసారు. జంతువులను అనవసర క్రూరత్వం నుండి రక్షించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. 1960 జంతు క్రూరత్వ చట్టంలోని సెక్షన్ 11 లో జంతు క్రూరత్వం అంటే జంతువులకు అనవసర నొప్పి, బాధ గురి చేసి ఏ పని అయినా క్రూరత్వంగా పరిగణింప బడుతుంది. ఈ చట్టమును కేంద్ర స్థాయిలో భారత ప్రభుత్వ జంతు సంక్షేమ బోర్డు, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ జంతు సంక్షేమ బోర్డు, జిల్లా స్థాయిలో జంతు క్రూరత్వ నిరోధక సంఘ ద్వారా పర్యవేక్షించ బడుతుంది. ఈ చట్టాలను అతిక్రమించి జంతు క్రూరత్వం నికు పాల్పడిన వారికి 1960 సెక్షన్ 32 ప్రకారం ఇండియన్ పీనల్ కోడ్ 428, 429 సెక్షన్ల కింద కేసు నమోదు చేయడంతో పాటు, అరెస్టు, జరిమానా, జైలు శిక్ష కూడా విధిస్తారన్నారు. ఈ నెల 17న మన భారత దేశంలో బక్రీద్ పండుగా చేసుక జరుగుతుంది. ఇందుకు గాను భారి ఎత్తున పశువులను రవాణ చేయడం, వధించడం జరుగుతుంది. పశువులను రవాణ చేసి ప్రక్రియలొ పశువులను కిక్కిరించి రవాణ చేయడం, పశువైద్యాధికారి నుండీ ఎటు వంటి ధ్రువ పత్రములు లేకుండ రవాణ చేయడం జంతు రవాణ చట్టం 1978, 2001 ప్రకారం నేరం. ఫుడ్ స్క్రిప్ట్, స్టాండర్డ్స్ ఆఫ్ ఇండీయ నియమ నిబందనల ప్రకారం మేకలు, గొర్రలు, పందులు, గేదెలు, కోళ్ళు, చేపలు జాతులకు సంబందించిన వాటిని ఆహారంగా తీసుకోవచ్చును. ఒంటెలను ఆహారంగా తీసుకోవచ్చని లేదు. కావున బక్రీద్ పండుగా నాడు ఒంటెలను వధించకూడదు.

ఈ పశువులను కబేళాలలో మాత్రమే వధించాలి. 1977, 1980 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గో వధ నిషేధ చట్టం ప్రకారం మన రాష్ట్రంలో ఆవులను, ఆవు దూడలను, ఎద్దులను వధించడం చట్ట రీత్యా నేరం. కావున బక్రీద్ పండుగా సందర్భంగా ఆవులను, ఆవు దూడలను, ఎద్దులను వధించ కూడదు. జంతు క్రూరత్వ చట్టం (1960), జంతు రవాణ చట్టం (1978, 2001), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గోవధ నిషేధ చట్టం (1977, 1980) జంతు సంక్షేమం పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి భాధ్యతగా ఉండాలని, ఈ మేరకు పోలీసు, రెవెన్యూ, రవాణ శాఖలు ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని, జంతు సంక్షేమ చట్టాలని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎస్.సత్యనారాయణ ఈ ప్రకటన ద్వారా కోరారు.

### నాగార్జున వర్సిటీలో

## వైఎస్ విగ్రహం తొలగింపు



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికార మార్పిడి అనంతరం వరుస పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితాలు వెల్లడై.. టీడీపీ కూటమి అఖండ విజయాన్ని సాధించిన సందర్భంలోనే వైఎస్ ఆరోగ్య వర్సిటీ పేరు బోర్డును తొలగించటం తెలిసిందే. ఎన్టీఆర్ వైద్య విద్య వర్సిటీ పేరును జగన్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును పెడుతూ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అప్పటికే ఒక దివంగత ముఖ్యమంత్రి పేరుతో ఉన్న వర్సిటీ పేరును మార్చటం సరికాదన్న సూచనలు వినిపించాయి. కావాలంటే పేర్లు పెట్టుకోవటానికి చాలానే పేర్లు ఉన్నాయని.. అలాంటప్పుడు పని కట్టుకొని మరీ ఎన్టీఆర్ వైద్య విద్యా వర్సిటీ పేరును మార్చాల్సిన అవసంర లేదని చెప్పినా వినకుండా.. పట్టుబట్టి మరీ పేరును మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమంటే.. నాడు భారీ విగ్రహానని ఏర్పాటు చేసిన పెద్దల సమక్షంలోనే తాజాగా ఆ విగ్రహాన్ని తొలగించటం గమనార్హం. సమాజానికి విద్యావంతుల్నిఅందించే విశ్వవిద్యాలయాల్లో రాజకీయ నేతల విగ్రహాలు పెట్టటం సరికాదని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయినప్పటికీ అప్పటి వీసీ ఆచార్య రాజశేఖర్ ఆ వాదనను పట్టించుకోలేదు. వర్సిటీ నిధులతో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నాటి ప్రభుత్వసలహాదారు.. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామక్రిష్ణారెడ్డిని ఆహ్వానించి విగ్రహాన్ని ఆవిష్కరించారు. దీన్ని తొలగించాలని కొన్నాళ్లుగా డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నా.. దాన్ని పట్టించుకోలేదు. అంతేకాదు విశ్వవిద్యాలయాన్ని రాజకీయ పార్టీలకు వేదికగా మార్చటం.. నాటి అధికార వైసీపీ ప్లీనరీ సందర్భంగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించటం లాంటి వివాదాస్పద నిర్ణయాల్ని తీసుకున్నారు. తాజాగా వైఎస్ విగ్రహాన్ని తొలగించాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. చివరకు వారి ఆందోళన వేడికి తగ్గిన ఆయన.. రెండు రోజుల్లో విగ్రహాన్ని తొలగిస్తానని చెప్పగా.. అందుకు విద్యార్థులు ససేమిరా అన్నారు. సాయంత్రం లోపు తొలగించాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మెట్టు దిగిన రాజశేఖర్.. అప్పటికప్పుడు ప్రొక్లెయిన్ తెప్పించి విగ్రహాన్ని తొలగించారు. ఈ అంశం వర్సిటీలో హాట్ టాపిక్‌గా మారింది.

### అంతరిక్ష కేంద్రంలో సూపర్ బగ్..

## బ్యాక్టీరియా.. డేంజర్‌లో సునీతా



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మన సునీతా విలియమ్స్ రికార్డు స్థాయిలో మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లిందనే శుభవార్తను ఇంకా ఆస్వాదిస్తుండంగానే.. మరో ఆందోళనకర వార్త చెవినపడింది. బోయింగ్ సంస్థ రూపొందించిన స్పేస్ క్రాఫ్ట్ లో సునీతా, మరో వ్యోమగామి బారీ యూజిన్ తో కలిసి బయల్దేరడానికి ముందే అనేక అవాంతరాలు ఎదురయ్యాయి. చివరి నిమిషంలో ఓసారి టూర్ క్యాన్సిల్ అయింది. ఎట్టకేలకు జూన్ 6న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టారు. ఈ నెల 13న వీరు తిరిగిరావాల్సి ఉంది. 'ఎంటర్‌బాక్టర్ బుగాన్‌డెన్సిస్' అనే బ్యాక్టీరియాను సూపర్ బగ్ గా పిలుస్తారు. ఇది ఐఎస్ఎస్ లో ఉన్నట్లుగా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది మూసి ఉండే (క్లోజ్డ్) వాతావరణంలో వేగంగా పెరుగుతుంది. మందులను నిరోధించగలిగేంత శక్తిమంతమైనది. అందుకే 'సూపర్ బగ్' అంటారు. శ్వాస కోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం కూడా చూపుతుంది.

**మొత్తం 9 మందికీ ముప్పు? :** ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో సునీతా సహా 9 మంది వ్యోవగాములున్నారు. వీరంతా సూపర్ బగ్ తో ఇబ్బందుల్లో పడ్డారు. ఈ 'స్పేస్ బగ్స్' గ్రహాంతర జీవులకు సంబంధించింది కాదని, వ్యోమగాముల ద్వారా భూమి నుంచి అంతరిక్ష కేంద్రానికి చేరి ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతరిక్ష యాత్రల సమయంలో వ్యోమగాములు భిన్నమైన ఆరోగ్య సవాళ్లు ఎదుర్కొంటారు. సంప్రదాయ వైద్యం అందదు. దీంతో వారి ఆరోగ్యంపై బ్యాక్టీరియా సూపర్ బగ్ ప్రభావం చూపుతుందా? లేదా? అని అంచనా వేస్తున్నారు. ఈ పరిశోధనలకు నాసా జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీకి చెందిన భారత సంతతి శాస్త్రవేత్త డాక్టర్ కస్తూరి వెంకటేశ్వరన్ సారథ్యం వహిస్తుండడం విశేషం. ఐఎస్ఎస్ లోని సూపర్ బగ్ జన్యువులు.. భూమిపై ఉన్నవాటికి భిన్నంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇతర సూక్ష్మజీవులతో సహా ఉనికిలో ఉన్న ఎంటర్‌బాక్టర్ బుగాండెన్సిస్ కొన్ని సందర్భాల్లో వాటి మనుగడకు సహకరించవచ్చని చెప్పారు. నాసా జేపీఎల్, ఐఐటీ మద్రాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డేటా సైన్స్ అండ్ ఏఐకు చెందిన ప్రొఫెసర్ కార్తీక్ రామన్ బృందం సంయుక్తంగా ఈ పరిశోధనలు నిర్వహిస్తున్నాయి.

## హెల్త్ వాయిస్

### కరివేపాకు ఇలా తింటే..
## కొవ్వు ఇట్టే కరిగిపోద్ది



కరివేపాకు లేకుండా మన వంటకాలు ఏవీ ఉండవు. ప్రతి ఇంట్లో కరివేపాకు చెట్టు పెంపకానికి ప్రాధాన్యం ఇస్తుంటాం. అయితే కరివేపాకులో ఆరోగ్య ప్రయోజనాలు మామూలువి కావు. ముఖ్యంగా కొవ్వును కరిగించడంలో కరివేపాకు బాగా పనిచేస్తుంది. జుట్టు సమస్యలను ఇది నయం చేయడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలను తీరుస్తుంది. రోజూ కరివేపాకు ఆకులను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పూర్తిగా తగ్గి రక్తనాళాల్లోని కొవ్వు కరిగిపోతుంది. జీవన విధానంలో వచ్చిన ఆహారపు అలవాట్ల మూలంగా ఎక్కువ మందిలో కొలెస్ట్రాల్ సమస్య పెరిగిపోయింది. అలాంటి వారికి సులభ మార్గం కరివేపాకు తినడం, కరివేపాకు జ్యూస్ తాగడంతో పాటు, కరివేపాకు వేసి నానబెట్టిన నీళ్లను ఉదయం లేచిన వెంటనే ఖాళీ కడుపుతో సేవించడం మూలంగా శరీరంలో కొవ్వును అరికట్టగలం. కరివేపాకులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, జుట్టు రాలే సమస్యల నివారణకు కరివేపాకులో నానబెట్టిన నీటిని తాగడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దృష్టి మెరుగుపడుతుంది. వివిధ రకాల కంటి సమస్యలను నివారిస్తుంది. కాలేయం ఆరోగ్యంగా ఉండడానికి కరివేపాకు ఎక్కువ వాడాలి. కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయం దెబ్బతినడం నిరోధిస్తాయి. రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ్యంగా స్త్రీలకు రక్తహీనత సమస్యను తీరుస్తుంది.


## టీనేజ్ బాలికలు సిగరెట్లు తెగ తాగేస్తున్నారు !



ఒక దశాబ్దంలో టీనేజ్ లో ఉన్నవారిలో ధూమపానం పెరుగుతుంది.. అయితే... ఈ పెరుగుదల బాలికలలో ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. దూమపానం ఆరోగ్యానికి హానికరం! కాదనేవారే లేరు!! అయితే... దూమపానం అంటే టీనేజ్ లోకి వచ్చిన అబ్బాయిలు ఎక్కువగా ఇది అలవాటు చేసుకుంటారని చాలామంది భావిస్తుంటారు కానీ.. ఈ విషయంలో టీనేజ్ బాలికలు కూడా ఏమాత్రం తగ్గడం లేదని అంటున్నారు. తాజాగా వెలువడిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తుంది. అవును... కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన భారత పొగాకు నియంత్రణ నివేదికలోని డేటా ప్రకారం... దేశవ్యాప్తంగా మొత్తం పొగాకు వినియోగం తగ్గినప్పటికీ, టీనేజ్ బాలికలలో ధూమపానం రెండు రెట్లు పెరిగింది. ఈ విషయంలో వయసుపైబడి మహిళలలో ధూమపానం తగ్గుతున్నప్పటికీ.. కౌమారదశలో ఉన్నవారిలో మాత్రం ఈ ధూమపానం పెరుగుతోందట. ఒక దశాబ్దంలో టీనేజ్ లో ఉన్నవారిలో ధూమపానం పెరుగుతుంది.. అయితే... ఈ పెరుగుదల బాలికలలో ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. బాలికలలో ధూమపానం 2009 మరియు 2019 మధ్య అబ్బాయిలతో పోలిస్తే బాలికల్లో సిగరెట్లు తాగడం 6.2 శాతానికి పెరిగిందట. అబ్బాయిలలో ధూమపానం 2.3 శాతం పెరిగిందట. ఇక పెద్దవారి విషయానికొస్తే... పురుషులలో 2.2 శాతం, మహిళల్లో 0.4 శాతం దూమపానం తగ్గిందని చెబుతున్నారు. ఇదే సమయంలో... ఆడపిల్లలలో ధూమపానం ప్రాబల్యం (2019లో 6.2 శాతం) మహిళల కంటే (2017లో 1.5 శాతం) చాలా ఎక్కువగా ఉందని నివేదిక చెబుతుంది! కాగా... టీనేజ్ అమ్మాయిలు ఎక్కువగా ధూమపానం చేయడానికి పలు కారణాలున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా... వేగంగా పరిపక్వం చెందడం, అబ్బాయిల మాదిరిగానే తమ బెంగను వదిలించుకోవడానికి, కూల్ గా కనిపించడానికి సిగరెట్ లు తీసుకోవడం మొదలుపెడుతు న్నారని అంటున్నారు. ఇదే సమయంలో... ఒత్తిడితో పాటు కొందరు తమ ఆకలి బాధలను చంపుకునే మార్గంగా కూడా దీన్ని చూస్తున్నారని అంటున్నారు.

**ఆరోగ్య ప్రమాదాలు ఏమిటి?:** ధూమపానం శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు వంటి హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇదే సమయంలో... పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. దీనివల్ల నెలలు నిండకుండానే పుట్టడం, ఊపిరితిత్తులు దెబ్బతినడం, పుట్టుకతోనే లోపాలతో పిల్లలు పుట్టడం వంటి అదనపు ప్రమాదాలు ఉంటాయని చెబుతున్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ జర్నల్ లోని 2019 అధ్యయనం ప్రకారం.. పురుషులతో పోలిస్తే ధూమపానం చేసే 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న మహిళలకు నిర్దిష్ట రకమైన తీవ్రమైన గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని తేలింది!

## తిన్న తర్వాత ఒక్క లవంగం ఛాయ్ తాగితే !



భారతీయ వంటకాల్లో వినియోగించే మసాలా దినుసుల్లో లవంగం ఒకటి. లవంగాలు వంటలో రుచితో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. వీటిని ఆహారంలో తీసుకుంటే అలసట, నిద్రలేమి, నోటి దుర్వాసన నుంచి బయటపడేందుకు ఉపయోగపడతాయి. ఆయుర్వేదం ప్రకారం లవంగాలు తినడం వల్ల ఎంజైమ్ స్రావాన్ని పెంచుతుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నివారణకు ప్రతిరోజూ 2 లవంగాలు తీసుకోవాలని, జీర్ణక్రియకు ఉత్తమ ఔషధం అని చెబుతున్నారు. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు రెండు లవంగాలు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. లవంగాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్‌తోపాటు ఇతర అనేక పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగకరంగా ఉంటాయి. లవంగాలలో విటమిన్-బి1, విటమిన్-సి, బీటా కెరోటిన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అలాగే వీటిల్లోని విటమిన్-కె, ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ వంటి పోషకాలు శరీరాన్ని ఫిట్‌గా ఉంచేందుకు సహాయపడతాయి. లవంగాలను ప్రతిరోజూ రాత్రి నిద్రించే ముందు తీసుకోవాలి. వేడినీళ్లలో రెండు లవంగాలు, చిటికెడు పసుపు వేసి బాగా మరిగించి తీసుకుంటే రకరకాల శారీరక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ప్రతి రోజూ భోజనం తర్వాత ఈ టీ తాగితే.. జీర్ణక్రియకు సంబంధించిన అనేక సమస్యలు, వ్యాధులు నయమవుతాయి.

## వయసు 40 దాటిందా ?



40 ఏళ్ల తర్వాత ఉడకబెట్టిన గుడ్డు కచ్చితంగా తినాలి. దీనిలో ప్రొటీన్, విటమిన్ డి, బయోటిన్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వయసు ముదురుతుంటే మనిషికి శరీరం సహకరించడం మానేస్తుంది. ఇక మారిన జీవన పరిస్థితులలో తింటున్న ఆహారం మనుషుల శరీర పటిష్టతను తగ్గిస్తుంది. ఇక 40 ఏళ్లు దాటితే అది మరింత క్షీణిస్తుంది. అందుకే మనం తింటున్న ఆహారం విషయంలో శ్రద్ధ వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అని నిపుణులు సూచిస్తున్నాయి. 40 ఏళ్ల తర్వాత ఉడకబెట్టిన గుడ్డు కచ్చితంగా తినాలి. దీనిలో ప్రొటీన్, విటమిన్ డి, బయోటిన్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఉడకబెట్టిన కోడిగుడ్లను తినడం వల్ల కండరాలు తగ్గకుండా శరీరం బలంగా తయారువుతుంది. ఇక పప్పు దినుసులలో ఎన్నో పోషకాలు దాగి ఉంటాయి. ప్రతిరోజు ఈ పప్పులతో కూడిన వంటకాలను తీసుకోవాలి. ఇవి విటమిన్లు, మినరల్స్‌తో పాటు పెద్ద మొత్తంలో ఫైబర్‌ను శరీరానికి అందిస్తాయి. దీనివల్ల మలబద్దక సమస్యను నివారించవచ్చు. పెరుగు, మజ్జిగ సరైన జీర్ణక్రియను నిర్వహించడానికి ప్రతిరోజు పెరుగు, మజ్జిగ తీసుకోవాలి. వీటిలో కాల్షియంతో పాటు ప్రో-బయోటిక్స్ ఉంటాయి . ఇది జీర్ణక్రియకు అవసరమైన బ్యాక్టీరియా సంఖ్యను అందిస్తుంది. దీంతో జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఆహారం డార్క్ చాక్లెట్, బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు మొదలైనవి యాంటీఆక్సిడెంట్లను అందించే కొన్ని ఆహారాలు. ఇది రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. వీటిని తరచుగా తీసుకుంటూ ఉండాలి. . దీంతో పాటు ఆకుకూరలు తినడం మూలంగా ఐరన్, విటమిన్లు, కాల్షియం, ప్రొటీన్లు వాటి నుండి లభిస్తాయి. కూరలు, చట్నీ రూపంలో వీటిని వండుకుని తినవచ్చు. ఇది మీ హిమోగ్లోబిన్, ఆర్బీసీ, డబ్ల్యూబీసీ కౌంట్ పెంచుతాయి. ఈ డైట్ మెయింటెన్ చేస్తే కచ్చితంగా 40 ఏళ్ల తర్వాత కూడా సంతోషంగా జీవించవచ్చు.

## రూ.50 లక్షల హోమ్ లోన్.. ఈ ప్లాన్‌తో 10 ఏళ్లలోపే తీర్చేయొచ్చు

ప్రస్తుతం సొంతింటి కల నెరవేర్చుకునేందుకు బ్యాంకుల్లో లోన్ తీసుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే, సరైన ప్రణాళిక లేకపోవడంతో చాలా మంది అధిక వడ్డీ చెల్లిస్తున్నారు. మీరు రూ.50 లక్షల హోమ్ లోన్ తీసుకుని 10 ఏళ్లోనే తీర్చేయొచ్చు. ఈ ప్లాన్ పాటిస్తే లోన్ తీర్చేయడమే కాదు బోలెడంత వడ్డీ ఆదా చేసుకోవచ్చు. మరి అది ఎలాగో తెలుసుకుందాం. స్థిరాస్తి ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే చాలా మంది బ్యాంకుల్లో లోన్ తీసుకుంటున్నారు. పెద్ద మొత్తంలో హోమ్ లోన్ తీసుకుని ఇల్లు నిర్మాణం లేదా అపార్ట్‌మెంట్లు కొంటున్నారు. అయితే, చాలా మంది సరైన ప్రణాళిక లేకుండా దీర్ఘకాలం పాటు ఈఎంఐలు (%జువీ×%) చెల్లిస్తూ లక్ష రూపాయలు అదనంగా చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తక్కువ సమయంలోనే లోన్ తిరిగి చెల్లించడం ఎలా? టెన్యూర్ తక్కువగా ఉంటే ఏ విధంగా వడ్డీ ఆదా చేసుకోవచ్చు? అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**లోన్ టెన్యూర్ తక్కువ ఉండేలా చూసుకోవాలి :** రుణం తిరిగి చెల్లించే వ్యవధి ఎక్కువగా ఉంటే అధిక వడ్డీ భారం మోయాల్సి వస్తుంది. ఉదాహరణకు మీరు రూ.50 లక్షల లోన్ తీసుకున్నారు అనుకుందాం. 9 శాతం వడ్డీ రేటుతో 10 సంవత్సరాల టెన్యూర్ ఎంచుకుంటే మీరు కట్టే వడ్డీ రూ.26 లక్షలు అవుతుంది. అదే మీరు 15 ఏళ్ల టెన్యూర్ పెట్టుకుంటే అప్పుడు మీరు రూ.41 లక్షలు వడ్డీ రూపంలోనే చెల్లించాల్సి వస్తుంది. అలాగే మీరు 20 ఏళ్ల ఎంచుకుంటే మీరు రూ.58 లక్షలు వడ్డీ చెల్లించాలి. అందుకే మీకు వీలైనంత తక్కువ సమయంలోనే లోన్ తిరిగి చెల్లించేందుకు చూడాలి. మీరు 10 ఏళ్లు ఎంచుకుంటే సగానికిపైగా వడ్డీ తగ్గించుకున్నట్లవుతుందని స్పష్టమవుతోంది. అలాగే వడ్డీ రేట్లు



సైతం మారుతుంటాయి. దీంతో వడ్డీ భారం పెరగవచ్చు కూడా.

**ఆదాయం పెరిగినప్పుడు ఈఎంఐ పెంచుకోవాలి :** తక్కువ టెన్యూర్ ఎంచుకున్నప్పుడు మీ ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. అయితే మీరు 15-20 ఏళ్ల టెన్యూర్ ఎంచుకున్నట్లయితే మీరు ఈఎంఐ క్రమంగా పెంచుకుంటూ వెళ్లేందుకు మంచి ఆప్షన్‌గా చెప్పవచ్చు. మీరు ప్రతి ఏటా ఈఎంఐ 5 శాతం పెంచుకుంటూ వెళ్తే 20 ఏళ్ల టెన్యూర్‌లో 8 ఏళ్లు ముందే మీ లోన్ తిరిగి చెల్లించేయొచ్చు. అలాగే మీరు ప్రతి ఏటా 10 శాతం ఈఎంఐ పెంచుకుంటూ వెళ్తే కేవలం 10 ఏళ్లలోనే మీ లోన్ తీరిపోతుంది. మీ ఆదాయం ప్రతి ఏటా పెరుగుతున్నప్పుడు ఈఎంఐ పెంచుకోవడం పెద్దగా ప్రభావం చూపదు. అలాగే మీరు వడ్డీ రూపంలో చెల్లించే అదనపు భారాన్ని ఆదా చేసుకోవచ్చు. మరోవైపు.. మీకు అదనపు ఆదాయం పెట్టుబడుల నుంచి వచ్చే రిటర్నులు, గిఫ్టులు, వార్షిక బోనసులు వంటివి వచ్చినప్పుడు వాటి ద్వారా లోన్ అమౌంట్ చెల్లించడం ద్వారా ఆదా చేయొచ్చు.

**బ్యాంకుల్లో లైఫ్ ఇన్సూరెన్స్ వద్దు :** మీరు పెద్ద మొత్తంలో హోమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు లైఫ్ ఇన్సూరెన్స్ సైతం తీసుకోవడం మంచిది. అయితే, హోమ్ లోన్ ఇస్తున్నప్పుడు లెండర్స్ సైతం లైఫ్ ఇన్సూరెన్స్ కవర్ ఇస్తుంటాయి. కానీ, మీరు ఈఎంఐ చెల్లించిన కొలది లైఫ్ కవర్ అనేది తగ్గుతూ వస్తుంది. దీంతో మీకు రక్షణ తగ్గిపోతుంది. మీరు లోన్ తీసుకునే బ్యాంకులో కాకుండా వేరే సంస్థ వద్ద లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం ద్వారా మీరు లోన్ ప్రీపేమెంట్ చేసినా మీకు భద్రత కొనసాగుతూనే ఉంటుంది.

**బెంచ్ మార్క్, లోన్ రేటు మధ్య లింక్ అర్థం చేసుకోవాలి :** చాలా వరకు గృహ రుణాలకు ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు ఉంటాయి. అలాగే అవి ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్‌తో లింక్ అయి ఉంటాయి. బ్యాంకులు వివిధ బెచ్‌మార్క్ తీసుకుంటాయి. సాధారణంగా ఆర్‌బీఐ రెపో రేటుతో లింక్ అయి ఉంటాయి. అయితే గతేడాది 2023 నుంచి రెపో రేటు 6.5 శాతం వద్ద స్థిరంగా ఉంది. బ్యాంకులు వడ్డీ రేటు రీసెట్ పీరియడ్ సెట్ చేస్తాయి. అది త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక పద్ధతిలో ఉంటుంది. ఈ విషయాన్ని మీరు తెలుసుకోవడం చాలా అవసరం.

**జాయింట్ హోమ్ లోన్ బెటర్ :** ఇంటి కొనుగోలు కోసం తీసుకునే రుణాలపై ప్రభుత్వం పన్ను మినహాయింపులు ఇస్తోంది. సెక్షన్ 24బీ ప్రకారం మీరూ రూ.2 లక్షల వరకు వడ్డీపై మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు. అయితే ధరలు పెరగడంతో ఇంటి కోసం తీసుకోవాల్సిన లోన్ అమౌంట్ పెరుగుతోంది. రూ.50 లక్షల హోమ్ లోన్ పై 9 శాతం వడ్డీతో 20 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుంటే ఏడాదికి రూ.4.5 లక్షలు వడ్డీ చెల్లించాలి. ఒక వేళ ఉద్యోగం చేసే భార్యభర్తలు జాయింట్ హోమ్ లోన్ తీసుకుంటే ఇద్దరు కలిసి రూ.4 లక్షల వరకు మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. జాయింట్ లోన్స్ ద్వారా అదనపు బెనిఫిట్స్ ఉంటాయి. చాలా రాష్ట్రాలు మహిళల పేరుపై రిజిస్ట్రేషన్ కోసం స్టాంప్ డ్యూటీ తక్కువగా విధిస్తున్నాయి.

## ఇండియన్ బ్యాంక్ స్పెషల్ స్కీమ్.. 8 శాతం మేర వడ్డీ



ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండియన్ బ్యాంక్ తమ కస్టమర్ల కోసం ప్రత్యేక టెన్యూర్లపై స్పెషల్ డిపాజిట్ స్కీమ్స్ అందిస్తోంది. స్పెషల్ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా గరిష్ఠంగా 8 శాతం వరకు వడ్డీ కల్పిస్తోంది. మరి ఇందులో రూ.1 లక్ష జమ చేస్తే ఎవరికి ఎంతొస్తుంది? ఇప్పుడు మనం తెలుసుకుందాం. దేశీయ పీఎస్‌యూ బ్యాంకుల్లో ఒకటైన ఇండియన్ బ్యాంక్ అధిక వడ్డీ రేట్లతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు అందిస్తోంది. అవే ఇండ్ సూపర్ 400 డేస్, ఇండ్ సూపర్ 300 డేస్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు. ఈ ప్రత్యేక టెన్యూర్ పథకాల ద్వారా గరిష్ఠంగా 8 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ రెండు పథకాల గడువు ముగిసిన క్రమంలో మరోసారి ఇటీవలే పొడిగించింది బ్యాంక్. ఫిబ్రవరి 5 వ తేదీ నుంచి ఎలాంటి డెడ్‌లైన్ లేకుండా ఎప్పుడైనా ఇందులో ఇన్వెస్ట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

**ఇండ్ సూపర్ 400 డేస్ స్కీమ్ :** ఈ స్పెషల్ రిటైల్ టర్మ్ డిపాజిట్ పథకంలో కనీసం రూ. 10 వేల నుంచి రూ. 2 కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ పథకం మెచ్యూరిటీ పీరియడ్ 400 రోజులుగా ఉంటుంది. కాలెబుల్ ఆప్షన్‌తో వస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్లకు 7.25 శాతం వడ్డీ ఇస్తుండగా సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం, 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు అయితే 8 శాతం వడ్డీ ఇస్తోంది. దీని ప్రకారం సూపర్ సీనియర్ సిటిజన్ పేరుపై ఇందులో రూ.1 లక్ష జమ చేసినట్లయితే 400 రోజుల మెచ్యూరిటీ తర్వాత వడ్డీ, అసలు కలిపి చేతికి రూ. 1, 08,757 వస్తాయి. అదే సీనియర్ సిటిజన్ పేరుపై చేస్తే రూ. 1,08,478 వరకు లభిస్తాయి. సాధారణ కస్టమర్‌కి అయితే రూ. 1,07,934 వరకు లభిస్తాయి..

## మూడు రోజుల లాభాలకు తెర



ప్రధానిగా మూడో సారి నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. వరుసగా మూడు రోజులు లాభాల్లో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల పాలయ్యాయి. అమ్మకాల ఒత్తిడితో బిఎస్ఇ సెన్సెక్స్ 203 పాయింట్ల నష్టంతో 76,490కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 31 పాయింట్లు తగ్గి 23,259 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 77,079 పాయింట్ల జీవిత కాల గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 77 వేల మార్కును దాటడం ఇదే మొదటిసారి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, మారుతి సుజుకి షేర్లు 2.6 శాతం వరకు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

## బిజినెస్ వాయిస్

### బ్యాంక్ ఉద్యోగులకు
## కేంద్ర ప్రభుత్వం శుభవార్త



బ్యాంక్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మే, జూన్, జులై కాలానికి గానూ డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) పెంచుతున్నట్లు ప్రకటించింది. బ్యాంక్ ఉద్యోగులకు డీఏ కాలిక్యులేషన్‌ను ఈ ఏడాది ప్రారంభంలోనే కేంద్రం మార్చింది. ఇప్పుడు వీరికి డీఏ ఎంత ఉంది.. ఇంకా బ్యాంక్ ఉద్యోగులకు సంబంధించి వారానికి 5 రోజుల పనిపై అప్డేట్ ఏంటి అనేది తెలుసుకుందాం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బ్యాంక్ ఉద్యోగులకు 2024 మే- జులై కి సంబంధించి డీఏ ప్రకటించింది. 15.97 శాతంగా నిర్ణయించింది. గతంలో కంటే పెంచింది. ఈ మేరకు 2024, జూన్ 10న ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఒక సర్క్యులర్ విడుదల చేసింది. ఇక ఉద్యోగులకు డీఏ ను ఇండస్ట్రియల్ వర్కర్స్ ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ -2016 ను బేస్‌గా తీసుకొని నిర్ణయిస్తుంటుంది. ఈ లెక్కన 2016 123.03 పాయింట్లను ప్రామాణికంగా తీసుకుంటుంది. ఇక ప్రతి త్రైమాసికం 3 నెలల సగటు ద్రవ్యోల్బణం నుంచి దీనిని తీసేస్తే అది డీఏ అవుతుంది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంతో చూస్తే.. జనవరి 2024లో ఇది 138.9 గా ఉంది. ఫిబ్రవరిలో 139.2, మార్చిలో 138.9 గా ఉంది. ఈ లెక్కన మూడు నెలల సగటు ద్రవ్యోల్బణం 139 గా ఉంది. బేస్ రేటు అయిన 123.03 కంటే ఇది 15.97 పాయింట్లు ఎక్కువ. అంతకుముందు త్రైమాసికంలో 138.76 సీపీఐగా ఉండగా.. దీనితో పోలిస్తే డీఏ 0.24 శాతం మేర పెరిగిందని చెప్పొచ్చు.

**జీతాలు పెంపు :** ఇక 2024 మార్చి నెలలో పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల ఉద్యోగులకు జీతాలు పెరిగిన సంగతి తెలిసిందే. ఇది దాదాపు 17 శాతం మేర పెరిగింది. మరోవైపు బ్యాంక్ ఉద్యోగుల నుంచి ఎప్పటి నుంచో వినిపిస్తున్న మరో ప్రధాన డిమాండ్ వారంలో 5 రోజుల పని. అంటే ప్రస్తుతానికి ప్రతి రెండో, నాలుగో శనివారాలు మాత్రమే సెలవు ఉండగా.. ఉద్యోగులు అన్ని శనివారాలూ సెలవు కావాలని కోరుతున్నారు. ఈ క్రమంలోనే బ్యాంక్ ఉద్యోగుల సంఘాలు దీనికి అంగీకారం తెలిపినట్లు గతంలోనే వార్తలొచ్చాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం మాత్రం ఇంకా లభించలేదని తెలిసింది.

**5 రోజుల పనిపై :** బ్యాంకు ఉద్యోగుల వారంలో 5 రోజుల పనికి సంబంధించి ఇప్పటికే ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, బ్యాంక్ యూనియన్లు అంగీకారానికి వచ్చినా కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఒక్కటే పెండింగ్‌లో ఉంది. ఇక ప్రతి శనివారం కూడా సెలవు పాటిస్తే.. అప్పుడు మిగతా రోజుల్లో వర్కింగ్ అవర్స్ స్వల్పంగా పెరగనున్నాయి. ప్రస్తుతం ఈ సమయం ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు ఉంది.

# బాత్ రూంలో అందాల ఫోజ్



కన్నడ ముద్దుగుమ్మ చైత్ర జె ఆచార్ సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. కన్నడ ముద్దుగుమ్మ చైత్ర జె ఆచార్ సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా మరోసారి చైత్ర షేర్ చేసిన పోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈసారి బాత్ రూంలో కెమెరాకు ఫోజ్ లు ఇచ్చింది. బాత్ షూట్ లో చైత్ర ఆచార్ క్లీ వేజ్ షో చేస్తూ, థైస్ అందాలను చూపిస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేస్తుంది కనుకే ముద్దుగుమ్మ చైత్ర చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 2019లో మొదటి సారి మహీరా అనే కన్నడ సినిమా లో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సందడి చేస్తుంది. సోజుగడ సూజుమల్లిగే పాటకు గాను 10వ సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్ ఉత్తమ గాయనిగా దక్కింది. సప్త సాగరాలు దాటి సినిమా తెలుగు లో డబ్ అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాతో తెలుగు లో కూడా ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది. ఆ మధ్య ఒక తెలుగు నిర్మాత ఈ అమ్మడిని తెలుగు సినిమా లో నటింపజేసేందుకు ప్రయత్నించాడు అంటూ వార్తలు వచ్చాయి. ప్రస్తుతానికి పూర్తిగా కన్నడ సినిమాలపై దృష్టి పెట్టిన ఈ అమ్మడు అతి త్వరలోనే సౌత్ లోని మరిన్ని భాషల్లో కూడా నటిస్తుందని అంతా నమ్మకంగా ఉన్నారు. ఆకట్టుకునే అందం తో పాటు నటన లో మంచి మెలుకువలు తెలిసిన ముద్దుగుమ్మ అవ్వడంతో చైత్ర కి ముందు ముందు మరిన్ని సినిమాల్లో ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా కమర్షియల్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకునే అవకాశం ఉంది.

# విశ్వక్ మెకానిక్ మొదలు

సినీ వాయిస్ CINEMA



యంగ్ హీరో విశ్వక్ సేన్ తాజాగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. కృష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకి మిక్స్ డ్ రివ్యూస్ వచ్చాయి. థియేటర్స్ లో ఓ వర్గం మాస్ ఆడియెన్స్ బాగానే ఎంజాయ్ చేశారు. దీంతో కమర్షియల్ గా మూవీ బాక్సాఫీస్ వద్ద టార్గెట్ ను ఫినిష్ చేసింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో విశ్వక్ సేన్ మార్కెట్ పై మరోసారి క్లారిటీ వచ్చేసింది. ఇక రాబోయే మరో సినిమాతో బిగ్ అందుకోవాలని చూస్తున్నాడు. అందుకే ఆ మూవీ.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి జూన్ 14న ఈ మూవీ నెట్ ఫ్లిక్స్ లోకి స్ట్రీమింగ్ అవుతోంది. ఇక రిజల్ట్ ఎలా ఉన్నా విశ్వక్ సేన్ చేతిలో ప్రస్తుతం మూడు సినిమాల వరకు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఇప్పటికే అఫీషియల్ గా స్టార్ట్ అయ్యాయి. రామ్ తాళ్ళూరి నిర్మాణంలో మెకానిక్ రాకీ మూవీ మెజారిటీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి రిలీజ్ కారణంగా ఫైనల్ షెడ్యూల్ వాయిదా పడింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూడ్ నుంచి బయటకొచ్చిన విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ మూవీ షూటింగ్ లో మళ్ళీ జాయిన్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ మూవీ ఫైనల్ షెడ్యూల్ ని స్టార్ట్ చేశారు. వీలైనంత వేగంగా ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసి ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం కంప్లీట్ అయిన తర్వాత మెకానిక్ రాకీ రిలీజ్ డేట్ పై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందంట. మెకానిక్ రాకీ మూవీలో విశ్వక్ సేన్ కి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది. రవితేజ ముళ్ళపూడి ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం తెరకెక్కుతోన్నట్లు తెలుస్తోంది. జేక్స్ బిజోయ్ ఈ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నారు. విశ్వక్ సేన్ ఈ సినిమాలో కార్ మెకానిక్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ చిత్రాన్ని తనకి అలవాటైన జోనర్ లోనే చేస్తున్నారు.

# మరో మాస్ కాంబో.. రవితేజ 75



సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రొడక్షన్ నెంబర్ 28 పేరుతో రవితేజ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మాస్ మహారాజా రవితేజ మరోసారి స్పీడ్ పెంచాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా కొనసాగుతున్న ఆయన కెరీర్ లో ధమాకా బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మళ్ళీ అదే రేంజ్ లో హిట్ కొట్టేలా కాంబినేషన్స్ సెట్ చేస్తున్నాడు. తన 75వ సినిమాతో మరొక మైలురాయిని చేరుకోబోతున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రొడక్షన్ నెంబర్ 28 పేరుతో రవితేజ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు యువ దర్శకుడు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. రవితేజ గతంలో ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్లు అందించినా, ఈ సినిమా చాలా డిఫరెంట్ యాంగిల్ లో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఫ్యాన్స్ చాలా కాలంగా రవితేజను పూర్తిస్థాయి మాస్ రోల్‌లో చూడాలని ఆశిస్తున్నారు. ఈ సినిమా ఆ అంచనాలను మించిన రీతిలో ఉండబోతుందని నిర్మాతలు తెలిపారు. భాను భోగవరపు, వాల్తేరు వీరయ్య చిత్రానికి డైలాగ్ రైటర్ గా, సమజవరగమన చిత్రానికి కథ మరియు స్క్రీన్‌ప్లే రైటర్ గా పనిచేసి, తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంతో, ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమాలో గ్లామరస్ బ్యూటీ శ్రీలీల రవితేజకు జంటగా నటిస్తున్నారు. ఈ జంట గతంలో 'ధమాకా' చిత్రంతో పెద్ద హిట్ అందుకున్నారు. అందుకే ఆ మూవీ.. డ్యాన్స్ తో ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ తో మంచి క్రేజ్ అందుకున్న ఈ జంట మరోసారి హిట్ కొట్టేందుకు రెడీ అయ్యారు. ఈ సినిమాకు సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో. 'ధమాకా' చిత్రానికి కూడా భీమ్స్ సంగీతం అందించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఇక సినిమాటోగ్రఫర్ గా విధు అయ్యానా, ప్రొడక్షన్ డిజైనర్ గా శ్రీ నాగేంద్ర టంగాల, ఎడిటర్ గా నేషనల్ అవార్డు విజేత నవీన్ నూలి బాధ్యతలు వహిస్తున్నారు. భాను భోగవరపు రచించిన కథకు నందు సావిరిగన డైలాగ్స్ అందిస్తున్నారు.

క్రీడా వాయిస్

## ప్రపంచ కప్‌లో దాయాది పాక్‌పై
# ఎప్పుడూ భారత్‌దే విజయం



ప్రపంచ కప్‌లో మాత్రం పరిస్థితి భిన్నం.. 8 సార్లు ఎదురుపడగా 7 సార్లు భారత్ నెగ్గింది. శ్రీలంక.. ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్.. న్యూజిలాండ్.. ఇప్పటివరకు వన్డే ప్రపంచ కప్ లో భారత్ పై పలుసార్లు గెలిచాయి.. ఆఖరికి 17 ఏళ్ల కిందటే బంగ్లాదేశ్ కూడా ఓడించింది. కానీ ఇప్పటివరకు మనపై ఒక జట్టు మాత్రం గెలవలేకపోయింది.. 13 సార్లు ప్రపంచ కప్‌లు జరిగితే.. ఏడుసార్లు తలపడినా పరాజయమే మిగిలింది.. కనీసం విజయానికి దగ్గరగానూ రాలేదు. టీ20 ప్రపంచ కప్ లో మాత్రం పరిస్థితి భిన్నం.. 8 సార్లు ఎదురుపడగా 7 సార్లు భారత్ నెగ్గింది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సింది ఈ ఫార్మాట్ గురించి.. క్షణాల్లో ఫలితం మారిపోయే టి20ల్లో గెలుపు ఓటములకు పెద్ద ప్రాధాన్యం ఉండదు. బ్యాటింగ్ బెంగ.. ఫీల్డింగ్ ఫెయిల్.. టీ20 ప్రపంచ కప్.. టీమిండియాకు కలే.. అన్నిచోట్లా మనదే గెలుపు.. పాకిస్థాన్ తో సమరం అందులోనూ ప్రపంచ కప్ లో అంటే భారత అభిమానులే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రేక్షకులూ ఎంతో ఉత్సాహం చూపుతారు. గత ఆదివారం అమెరికాలో జరిగిన టి20 ప్రపంచ కప్ మ్యాచ్ దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. కాగా, అమెరికాలో భారత్-పాకిస్థాన్ తలపడడం ఇదే తొలిసారి. యూరప్ నుంచి అమెరికా వరకు.. భారత్-పాక్ ఇప్పటివరకు వన్డే ప్రపంచ కప్ లో భాగంగా ఆస్ట్రేలియా, యూరప్, ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో తలపడ్డాయి. ప్రతిచోటా భారత్ దే విజయం. టి20 ప్రపంచ కప్ లో వీటికితోడు తాజాగా ఉత్తర అమెరికా ఖండంలోని అమెరికాలో జరిగిన మ్యాచ్ లోనూ టీమిండియా గెలుపొంది అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. మిగతా జట్లకు దక్కని రికార్డు ఇది.. ప్రపంచంలోని మిగతా ఏ జట్ల మధ్య మ్యాచ్ జరిగినా లేని క్రేజ్.. టీమిండియా-పాక్ తలపడితే వస్తుంది. అంతేగాక.. ఇప్పుడు ఉత్తర అమెరికా ఖండంలోనూ ఇరు జట్లూ తలపడడం మరో ప్రత్యేకతగా నిలిచింది. బహుశా మరే జట్లూ ఇన్ని భిన్న ఖండాలలో ఆడి ఉండవేమో?

# విజయానికి-ఓటమికి మధ్య.. ఓ బౌండరీ..

## బంగ్లా-దక్షిణాఫ్రికా 'ఢీ'ఆర్ఎస్



జరుగుతున్నది టి20 ప్రపంచ కప్ నా? లేక టెస్టు మ్యాచా? అర్థం కాని పరిస్థితుల్లో ఉంది అమెరికా వేదికగా సాగుతున్న టి20 ప్రపంచ కప్. మొన్నటికి మొన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో ఒక్క ఇన్నింగ్స్ లో దాదాపు 300 స్కోరుకు దగ్గరగా వచ్చిన పరిస్థితి. కానీ, అది ముగిసిన వారంలోనే అమెరికాలో జరుగుతున్న టి20 ప్రపంచ కప్ లో మాత్రం కనీసం 100 పరుగులైనా కష్టంగా కనిపిస్తోంది. అంతగా బౌలర్ల జోరు కొనసాగుతోంది. అయితే, ఆ చిన్న స్కోర్లను కూడా కాపాడుకుని జట్లు గెలుస్తున్నాయి. మొన్న పాకిస్థాన్ పై భారత్ 119 పరుగులే చేసి నెగ్గగా.. బంగ్లాదేశ్ పై దక్షిణాఫ్రికా 113 పరుగులే కొట్టినా గట్టెక్కింది. మ్యాచ్ లో ఓడినా.. గొప్ప బౌలింగ్ తో సఫారీలను కట్టడి చేసి.. బ్యాటింగ్ లో విజయానికి దగ్గరగా వెళ్లింది బంగ్లాదేశ్. టి20 ప్రపంచ కప్‌లో సోమవారం 4 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మొదట దక్షిణాఫ్రికా ఆరు వికెట్లకు 113 పరుగులే చేసింది. క్లాసెన్ (46బీ 44 బంతుల్లో 2x4, 3x6), మిల్లర్ (29బీ 38 బంతుల్లో 1x4, 1x6) పుణ్యమాని ఆ మాత్రం స్కోరు వచ్చింది. ఛేజింగ్ లో బంగ్లా తడబడింది. 7 వికెట్లకు 109 పరుగులే చేసింది. తౌఫిక్ హృదోయ్ (37) టాప్ స్కోరర్. 17 ఓవర్లకు స్కోరు 94. విజయానికి చివరి మూడు ఓవర్లలో 20 పరుగులు, ఆఖరి ఓవర్లో 11 పరుగులు అవసరం. స్పిన్నర్ కేశవ్ మహరాజ్ బౌలింగ్ లో తొలి రెండు బంతుల్లో 4 పరుగులు రాగా మూడో బంతికి జేకర్ అలీ (8) ఔటయ్యాడు. నాలుగో బంతికి సింగిల్ (బై) వచ్చింది. 2 బంతుల్లో 6 పరుగులు అవసరం కాగా.. మహ్మదుల్లా కొట్టిన భారీ షాట్ ను లాంగాన్ బౌండరీ వద్ద మార్క్రమ్ అద్భుతంగా అందుకున్నాడు. చివరి బంతికి సింగిలే రావడంతో దక్షిణాఫ్రికా గెలిచేసింది. బంగ్లాదేశ్‌పై కేవలం 4 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# సాత్విక్-చిరాగ్ జోడీకి 3వ ర్యాంక్

## బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల



**లాసన్నె:** అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యుఎఫ్) తాజా ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ డబుల్స్ జోడీ 3వ ర్యాంక్‌కు పడిపోయింది. ఈ ఏడాది నిలకడగా రాణిస్తున్న వీరు తాజా ర్యాంకింగ్స్‌లో టాప్ ర్యాంక్‌ను కోల్పోయారు. మంగళవారం తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సాత్విక్-చిరాగ్ జంట మూడో స్థానంలో నిలిచింది. చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్, వాంగ్ చాంగ్‌లు అగ్రస్థానం సొంతం చేసుకున్నారు. డెన్మార్క్ డబుల్స్ జోడీ కింగ్ అస్ట్రుప్, అండర్స్ స్కారుప్ రస్ముస్సెన్‌కు రెండో స్థానం దక్కింది. థారులాండ్ ఓపెన్ విజయంతో చిరాగ్-సాత్విక్ జోడీ నంబర్ వన్ ర్యాంకుకు ఎగబాకింది. ఆ తర్వాత జరిగిన సింగపూర్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే వెనుదిరగడం.. ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి వైదొలగడంతో వీళ్ల ర్యాంక్ మూడుకు పడిపోయింది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణరు, లక్ష్య సేన్‌లు టాప్ -15లో నిలిచారు. ప్రణయ్ కు 10వ ర్యాంక్.. లక్ష్య సేన్‌కు 14వ ర్యాంక్ దక్కింది. కిడాంబి శ్రీకాంత్ ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయి 32తో సరిపెట్టుకున్నాడు. యువకెరటాలు ప్రియాన్షు రజావత్ 34వ, కిరణ గోర్గ్ 35వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు తన ర్యాంక్ నిలబెట్టుకుంది. రెండేండ్లుగా ఒక్క టైటిల్ కూడా గెలవని ఆమె పదో స్థానంలో నిలవగా.. ప్యారిస్ ఒలిపింక్స్‌కు అర్హత సాధించిన తనీశా క్రాస్టో, అశ్విని పొన్నప్ప జోడీ 19వ ర్యాంక్‌లో నిలిచింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com